జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 18 సెప్టెంబర్ 2025 పేజీలు : 14






2 లో..

పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలి

## కెజిబివి, ఇంటర్మీడియట్ కళాశాలలో ఫలితాలను పెంచడంపై దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



2 లో..

### ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన

# ప్రభుత్వం పనిచేస్తుంది

భారతదేశానికి స్వాతంత్రం తెచ్చేందుకు ఎంతోమంది కృషి చేసినట్లుగానే, తెలంగాణ సాధనకు అనేక మంది అమరులయ్యారు

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ



నల్గొండ సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి ప్రతినిధి): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆయన నల్గొండ ...మిగతా 2లో



## అధికారపక్షంలో ప్రతిపక్షం... రాజగోపాల్ రెడ్డి

రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ ఇవ్వలేదు

యువతకు కేవలం 50 వేల ఉద్యోగాలే ఇచ్చారు

నిరుద్యోగులతో పెట్టుకున్న దేశాల పరిస్థితి చూస్తున్నాం

రాష్ట్రంలో ప్రతిపక్షమే లేదు అందుకే ప్రశ్నిస్తున్నా నంటు సమర్ధన

తెలంగాణ విమోచన దినం రోజు గన్ పార్క్ వద్ద అమరులకు నివాళులు

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరో మారు హాట్ కామెంట్స్

**సంస్థాన్ నారాయణపురం,**

సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి) : అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరో మారు సొంత ప్రభుత్వంపై విమర్శలను ఎక్కు పెట్టి రాష్ట్రంలో సంచలనంగా మారారు. రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రి పదవిని ఆశించి బంగ పడిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత ప్రభుత్వం పై తరచూ విమర్శలు చేస్తూ రాష్ట్ర రాజకీయాలలో సంచలనంగా మారారు. గత రెండు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం పై,ˊ ...మిగతా 4లో

## అమరుల త్యాగాల ఫలితమే స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేరింది

రాష్ట్ర ఐటి,ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్,పరిశ్రమలు వాణిజ్యం మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి)**

:బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో రాష్ట్ర ఐ టి,ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్,పరిశ్రమలు %�డ%వాణిజ్యం మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మాత్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు .ముందుగా మంత్రి జాతీయ పతాకావిష్కరణగావించి,పోలీస్ లచే గౌరవ వందనం స్వీకరించి జాతీయ గీతాలాపన, రాష్ట్రీయ గీతాలాపన చేశారు .అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవము జరుపుకుంటున్న శుభ సందర్భంగా రాచరిక...మిగతా 11లో

# కెజిబివి,ఇంటర్మీడియట్ కళాశాలలో ఫలితాలను పెంచడం పై దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి ):

కెజిబివి,ఇంటర్మీడియట్ కళాశాలలో ఫలితాలను పెంచడం పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆయా పాఠశాలలు,ఇంటర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ను ఆదేశించారు. బుధవారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కేజీ బి వి లు, ఇంటర్ కళాశాలల్లో ప్రవేశాలు, అఫ్లిషన్, ఫలితాలు, ఫేస్ రికగ్నిషన్ సిస్టం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. గడిచిన 3 సంవత్సరాలలో ప్రవేశాలు తక్కువగా ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ కళాశాలల్లో లెక్చరర్ల కొరతను తీర్చడమే కాకుండా, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నదని, అందువలన అడ్మిషన్స్ పెరిగే విధంగా ప్రిన్సిపల్స్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. అలాగే



కొన్ని కళాశాలల్లో ఫలితాలు తక్కువగా ఉన్నాయని, అలాంటి కళాశాలల్లో ఫలితాలు పెంపొందించడం పై దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని అన్ని ఇంటర్ కళాశాలల్లో నూటికి నూరు శాతం ఫేస్ రికగ్నిషన్ సిస్టం కవరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. యు డైస్ పూర్తిస్థాయిలో చేయాలని, అన్ని వివరాలు ఎప్పటికప్పుడు నింపాలని అన్నారు. కాగా ప్రభుత్వ సెక్టార్ లో పనిచేసే 97 మోడల్ స్కూల్స్, కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, మోడల్ స్కూల్ లకు సంబంధించిన ప్రిన్సిపాల్స్ తో ఆమె సమీక్ష నిర్వహించారు. విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి విద్యను అందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. అడ్మిషన్స్ తక్కువగా ఉన్నచోట అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంపొందించే చర్యలు చేపట్టాలని, అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలన్నారు. తాను కేజీబీవీలు, ఇతర పాఠశాలల సందర్శన సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం జరుగుతున్నదని, కొన్ని పాఠశాలల్లో అభ్యసన సామర్థ్యాలు లోపించినట్లు గుర్తించామని, అందువల్ల ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. జిల్లా ఇంటర్మీడియట్ వైద్యాధికారి దశ్రు నాయక్, డీఈవో భిక్షపతి, ఆర్సిఓ స్వప్న, బలరాం, తదితరులు మాట్లాడారు. కాగా వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపల్స్ ఈ సమీక్షా సమావేశానికి హాజరయ్యారు.

# పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి): పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె నల్గొండ మండలం, దోమలపల్లి లో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తనిఖీ చేశారు. కాగా దోమలపల్లికి 70 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాగా, 56 ఇండ్లు వివిధ దశలలో ఉన్నాయని గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గిరిధర్ లు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అయితే ఈ 56 ఇళ్లలో పూర్తి అయిన ఇళ్లకు తక్షణమే అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, నల్గొండ తహసిల్దార్ పరుశురాం, కలెక్టర్ వెంట ఉన్నారు.



# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన ప్రభుత్వం పనిచేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)



జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి సందేశం ఇస్తూ... "వెట్టి నుంచి తెలంగాణ మట్టికి, ఈ ప్రాంతానికి" విముక్తి కలిగిన సెప్టెంబర్ 17 ను పురస్కరించుకొని తెలంగాణ ప్రజాప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. భారతదేశానికి స్వాతంత్రం తెచ్చేందుకు ఎంతోమంది కృషి చేసినట్లుగానే, తెలంగాణ సాధనకు అనేక మంది అమరులయ్యారని, తెలంగాణ ఉద్యమంలో నల్గొండ జిల్లా కీలక పాత్ర పోషించిందని, అంతేకాక నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి సెప్టెంబర్ 17న విముక్తి కల్పించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిపిన మహోద్యమంలో అమరులైన తెలంగాణ బిడ్డలందరికి ఆయన నివాళులు అర్పించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత కోఠి మహిళా విశ్వ విద్యాలయానికి "చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం" గా నామకరణం చేశామని, ప్రభుత్వ మరియు ప్రభుత్వ రంగ సంస్థలలో కొత్త ఉద్యోగకల్పన కోసం జాబ్ క్యాలెండర్ ను ప్రకటించడం జరిగిందని, రాష్ట్ర మహిళలందరికీ మహాలక్ష్మి పథకం కింద ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించామని, ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచామని, మహాలక్ష్మి పథకం కింద నిరుపేదలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నామని చెప్పారు. పేదవారి ఆత్మగౌరవ ప్రతీకలైన ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించుకుని గృహ ప్రవేశాలు కూడా చేసుకుంటున్నామని, నిరుపేదలకు గృహజ్యోతి పథకం క్రింద నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని, చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో ఏక కాలంలో 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామన్నారు. నల్గొండ జిల్లాలో 2 లక్షల 33 వేల 981 మంది రైతులకు 2044.83 కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది. రుణమాఫీలో నల్గొండ జిల్లాకు అత్యధిక లబ్ధిజరగడం సంతోషమన్నారు.ప్రజా గాయకుడు గద్దర్ పేరిట సినీ అవార్డులు ఏర్పాటు చేసి అవార్డులు ఇచ్చామని, అందెశ్రీ రాసిన "జయ జయ హే తెలంగాణ" ను రాష్ట్ర గీతంగా ప్రకటించుకున్నామని, తెలంగాణ తల్లి రూపానికి రాజ ముద్ర వేసుకున్నామన్నారు. రాష్ట్ర సచివాలయం నుంచి కలెక్టరేట్ల దాకా తెలంగాణ తల్లి విగ్రహాల ఏర్పాటు చేస్తున్నామన్నారు. బహుజన ప్రజా రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించుకున్నామని, మహిళలకే పూర్తి అధికారం ఇస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేశాం. స్వయం సహాయక సంఘాల మహిళలే నిర్వహిస్తారన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు భూమిని కేటాయించడం జరిగిందని, నల్లగొండ లో పనులు శరవేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించి నిరుపేదలకు మెరుగైన విద్యను అందిస్తామన్నారు. 2004 సంవత్సరంలో 1900 కోట్ల అంచనా వ్యయంతో అప్పటి ముఖ్యమంత్రి వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి ని ఒప్పించి కి శంకుస్థాపన చేయించామని, 2004 నుండి 2014 వరకు 70శాతం పనులు పూర్తయితే 2014 తర్వాత వచ్చిన ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టిందని, ఇలా ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న టన్నెల్ నిర్మాణ పనులు మన ప్రజా ప్రభుత్వం ఏర్పాడ్డాక మళ్ళీ ప్రారంభించుకోవడం జరిగిందని, ఇటీవల దూరదృష్టావశాత్తు





జరిగిన ప్రమాదం వల్ల పనులు మళ్లీ ఆగిపోవడం జరిగిందని, బ్రాహ్మణ వెల్లల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రిజర్వాయర్ పనులు భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో పూర్తి చేసి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా, ప్రారంభించుకున్నామన్నారు. కాలువలో లైనింగ్ లేకపోవడం వల్ల నీరు నిలువకపోగా, చివర చివరి ఆయకట్టుకు సకాలంలో నీరందడం కష్టమవుతోందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు, ఎస్ఎల్బిసి కాలువకు 110 కిలోమీటర్ల పొడవున లైనింగ్ పనులు చేయడానికి రూ.442 కోట్ల నిధులతో, ప్రభుత్వ ఉత్తర్వు నెం.80, తేదీ 30.04.2025 ప్రకారం మంజూరు చేసుకున్నమని, టెండర్లు పిలిచామని, త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా 4 నియోజక వర్గాలకు, 7 మండలాలకు, 94 గ్రామాలకు సాగు నీరు మరియు 107 గ్రామాలకు త్రాగునీరు అందుతుందని, అదేవిధంగా ఈ ప్రాజెక్టు క్రింద 10 వేల 100 ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి తీసుకురావడమే కాకుండా 17 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులలో నీరు నింపడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ శుద్ధీకరణ త్వరగా పూర్తి చేసుకొని గోదావరి జలాలను మూసి ద్వారా మన జిల్లాకు తీసుకువచ్చి సాగునీరు, తాగు నీరు అందించడానికి దృఢసంకల్పంతో ఉన్నామని, ఇకపోతే, 5 ఎకరాలలో 20 కోట్ల రూపాయలతో ఎస్ ఎల్ బి సి నల్లగొండ నందు నర్సింగ్ కళాశాలను, నల్లగొండ పట్టణంలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను నిర్మించుకుంటున్నామని,

జిల్లాకు విశ్వ విద్యాలయం ఉండాలని ఎంతో పట్టుబట్టి సాధించిన మహాత్మగాంధీ యునివర్సిటీలో మట్టి బిడ్డలు గోల్డ్ మెడల్స్, డిగ్రీ పట్టాలు అందుకుంటుంటే ఎంతో గర్వకారణంగా అనిపిస్తుంది. మరింత మెరుగ్గా తీర్చిదిద్దేందుకు మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయం అన్నేపర్తి వద్ద 5 కోట్ల రూపాయలతో న్యాయవిద్యా కళాశాల మరియు 6 కోట్ల రూపాయలతో బి. ఫార్మసీ కళాశాల ఏర్పాటు చేసి 2026-2027 నుండి కొత్త కోర్సులు అందుబాటులోకి వచ్చేలా కృషి చేశామన్నారు. నల్గొండ పట్టణంలో భారీ లారీలు తిరగడం వల్ల ప్రమాదాలు జరిగి, ఎన్నో ప్రాణాలు కోల్పోతున్నామని, దీనికి పరిష్కారంగా, రూ.596 కోట్ల వ్యయంతో నల్గొండ బైపాస్ రోడ్డును నిర్మించేందుకు పనులు ప్రారంభించామని, రైతులకు మెరుగైన భూపరిహారం అందిస్తూ ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. 6000 మంది విద్యార్థులతో ఉన్న సెయింట్ అల్ఫోన్స్ పాఠశాలల్లో, విద్యార్థుల భద్రత కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను ఇటీవలే ప్రారంభించుకున్నామని,

అలాగే, ఎల్బీ నగర్ నుండి హయత్‌నగర్ వరకు 5.5 కిలోమీటర్ల పొడవుతో డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఇందులో ఒకటి రహదారి, మరొకటి మెట్రో రైలు వెళ్ళే విధంగా ప్రణాళిక, రూపొందిస్తున్నామని తెలిపారు.

# దేవరకొండలో జోరుగా వినిపిస్తున్న కిషన్ నాయక్ పేరు?



## స్థానికంలో నెగ్గాలంటే మండల నాయకత్వం మారలా?

## గ్రామాల్లో కిషన్ నాయక్‌కు అంత క్రేజీ ఎందుకు?

## పార్టీ బలోపేతం కావాలంటే కంకణాలతోనే సాధ్యమా?



చింతపల్లి సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)

**తెలంగాణ రాష్టం ఏర్పడ్డాక తెరాస తిరుగులేని పార్టిగా ఎదిగింది.కొత్త ఉత్సహంతో ఉన్న కారు పార్టీ నాయకులు ప్రతి గ్రామంలో గులాబీ జెండాలు ఎగరవేశారు.నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్టంలో మొదటి సారిగా 2014 సంవత్సరంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. నాటి ఎన్నికల్లో 119 అసెంబ్లీ స్థానాలకు 21 స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగ టీడీపీ 15 గెలువగా ఇంటి పార్టీ తెరాస 63స్థానాలు గెలుచుకొని ఆదిపత్య శక్తిగా అవతరించింది. దీంతో తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా కెసిఆర్ ప్రమాణస్వీకారం చేశాడు.తెరాస తెలంగాణ రాష్టంలో తిరుగులేని పార్టిగా ఎదిగింది.**

సీఎం కెసిఆర్ ప్రవేశ పెట్టిన వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజల ఆకర్షితులు కావడంతో 2018 లో సైతం టిఆర్ఆర్ పార్టీకి 88 ఎమ్మెల్యే సీట్లు రాగ వివిధ కూటమి పార్టీలకు 21 సీట్లకు మాత్రమే పరిమితం కావడంతో ఇంటి పార్టీ అయిన తెరాస రెడోసారి అధికారం దక్కించుకుంది.ఇక రెడోసారి అధికారంలోకి వచ్చినటీఆర్ఎస్ పార్టీ గ్రామాల్లో వివిధ అభివృద్ధి పథకాలుతో నాయకులు ప్రజలతో మమేకం కాకుండా పార్టీ నాయకులకు తోత్తులకు మాత్రమే బాగో కులు చూసుకోవడంతో పార్టీతో పాటు నాయకుల మీద సైతం వ్యతిరే కత మొదలైంది.ఇక దేవరకొండ నియోజకవర్గాని వస్తే ఇక్కడే ఆట మొదలయింది.నియోజకవర్గంలో మొత్తం 7 మండలల్లో టీఆర్ఎస్ పార్టీ మనుగడ బాగానే ఉంది.కానీ మండల నాయకుల సమన్వయ లోపంతోపార్టీ నాయకుల అంతర్గత విభేదలు వళ్ళన పార్టీకి నష్టం కలిగింది.నాయకులు తమ పనుల నిమిత్తం పనిచేసుకున్నారే గాని ప్రజలను పట్టించుకున్న దాకాలు లేవు.దీనికి తోడుగా గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో సమస్యలు ఎమ్మెల్యే తెలుసుకోక పోవడం ఒక ఎత్తైతే ఆదే గ్రామాల్లో ఉండే గల్లీ నాయకులు చేసిన లొల్లే ఎక్కువ కనిపి ంచేది.అధికారంలో ఉన్నామని అహంకారమో లేక మమ్మల్ని ఎవ్వరు ఏమి చేస్తారన్న ధీమాతోనో గాని మొత్తం మీద ప్రజలను ప్రజల ను,ప్రజా సమస్యలను గాలికి వదిలేశారు.దీంతో పాటు వివిధ మం డలల నుండి ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడం కోసం ఎమ్మెల్యే కార్యాలయనీకి వస్తే ఎమ్మెల్యే కంటే ముందే అయన వెనకాల ఉండే చోటమోటా గాళ్ళు ఎమ్మెల్యేలను కలవడం కుదరదాని ప్రజలను తిట్టి పంపిన రోజులే ఎక్కువ ఉన్నాయి.దీంతో పాటు దేవరకొండ నియో జకవర్గంలో ఎమ్మెల్యే పేరు చెప్పుకొని కొందరు నాయకులు చేసిన నయా దందా,అరాచకాలే ప్రజల్లో ఎక్కువ కనిపిం చేవి.ఇలా మాజీ ఎమ్మెల్యే సైతం ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని,దీంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని ఎన్నో విమర్శలు వెళు



వెత్తాయి.ఇలా ప్రతి సంవత్సరం టిఆర్ఎస్ పార్టీ గ్రాఫ్ తగ్గిందే గాని పార్టీ బలోపేతం ఎక్కడ కాలేదు.ఇక చింతపల్లి మండలానికి వస్తే రెండోసారి అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం 2019 లో స్థానిక ఎన్నికల్లో మొత్తం 34 గ్రామపంచాయతీలకు కాంగ్రెస్ 12,టీడీపీ 01,బీజేపీ 2 సర్పంచి స్థానాలను గెలుచుకున్నాయి.అయితే అప్పటికి అధికారంలో ఉన్న టీఆర్ఎస్ పార్టీ మండలంలో ఉన్న 34



పంచాయతీలు గెలుస్తామని చెప్పుకున్న నాయకులకు ప్రజలు మాత్రం తగిన గుణపాఠం చెప్పారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడవక ముందే ప్రజల్లో ఇంత వ్యతిరేకత వచ్చిందంటే మండల నాయకులు ప్రజలతో ఎంతవరకు మమేకమై ఉన్నారో అర్థం చేసుకోవాలి. అప్పుడే టీఆర్ఎస్ పార్టీకి గట్టి పోటీగా నిలిచినా కాంగ్రెస్ పార్టీ 12 సర్పంచిస్థానాలు ,01 ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకుంది.ఇక స్థానిక ఎన్నికల అనంతరం పార్టీలో వర్గ విభేదలతో నాయకుల సమన్వయ లోపం ఏర్పడింది.దీంతో ఓ మండల నాయకులు పార్టీనే వీడే పరిస్థితి ఏర్పడింది.పార్టీని విడిన నాయకుడు తెలంగాణ ఏర్పాటుకు ముందు సైతం పార్టీ నిలుపుకోవడం కోసం అనేక పార్టీ కార్యక్రమాలు చేస్తూ కార్యకర్తలను మమేకం చేశారు.మండల పార్టీ పగ్గాలు పట్టి పార్టీని ముందుకు నడిపాడు.అయితే ఆ నాయకుడికి ఎమ్మెల్యే సహకారం లేకపోవడంతో పార్టీలో గంధరగోళం మొదలైనంది.కర్ణుడి చావుకు అనేక కారణాలు అంటు టీఆర్ఎస్ ఉనికి కోల్పోవడానికి అనేక కారణాలు మొదలయ్యాయి.ఇక ఆదే నాయకుడు కొన్నేళ్లుగా పార్టీ ఆంటీపెట్టుకొని అనేక పార్టీ కార్యక్రమాలు చేస్తూ పార్టీ బలోపేతానికి కృషిన ఆ నాయకుడికి చివరికి నిరాశే మిగిలింది.మాల్ మార్కెట్ పదవి పెట్టిన పంచాయతీ ఆ నాయకుడు పార్టీ వవీడేవరకు కొనసా గింది.పార్టీ కోసం పని చేసిన నాయకులను గుర్తించకుండా వేరే మ ండల నాయకుని గుర్తించి మార్కెట్ చైర్మన్ పదవి కట్టబెట్టడంతో ఇక చేసేది ఏమిలేక ఆ నాయకుడు పార్టీ సభ్యత్వానికి, పార్టీకి రాజీనామా చేశాడు.ఇక నాటి నుండి టీఆర్ఎస్ పార్టీలో వర్గ విభేధాలతో పాటు పార్టీ ఉనికినీ కోల్పోయింది.అప్పటి నుండి మండల పార్టీ నాయకుల పదవులు మారిన పార్టీ బలోపేతం కాలేదని ప్రచారం.ఇక మండల పార్టీ నాయకత్యం మారితేతప్ప పార్టీ బలోపేతం కాదని జోరుగా ప్రచారం జరుగుతుంది.అయితే 2024 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రవీంద్ర కుమార్ నాయక్ పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ 30 వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించారు.దీంతో గ్రామాల్లో ఎమ్మెల్యే ఓటమితో పాటు ప్రభుత్వం కూడ మారడంతో టీఆర్ఎస్ పార్టీ గ్రాఫ్ ఛతికిలా పడిపోయింది. మళ్లి చింతపల్లి మండలంలో పార్టీ బలోపేతం కావాలంటే రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పాత్ర కీలకం కానుంది.పార్టీ నాయకు లను, కార్యకర్తలను మమేకం చేయాలంటే కంకణాలతోనే సా ధ్యమని పార్టీ నాయకులు చెపుతున్నారు.రాభోయే స్థానిక ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీకి దీటుగా పోటీ చేయాలంటే మండలంలో కంకణాల వెంకట్‌రెడ్డి చక్రం తిప్పాలని ప్రచారం.ఇక టీఆర్ ఎస్ పార్టీలో కొత్త మోకాల కోసం కార్యకర్తలు ఎదురు చూస్తు న్నట్లు ప్రచారం జరుగుతుంది. చింతపల్లి మండలంతో పాటు వివిధ మండలాల్లో నేనావత్ కిషన్ నాయక్ పేరు జోరుగా వినిపిస్తుంది.కిషన్ నాయక్ కాంగ్రెస్ పార్టీలో సుధీర్గ కాలంగా పనిచేశాడు.విద్యార్థి దశనుండే కాంగ్రెస్ పార్టీలో చూరిగ్గా పని చేసి గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగడంతో ప్రతి గ్రామంలో కిషన్‌నాయక్‌కు అభిమానులు ఎక్కువ య్యారు. దీంతో పాటు కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎదిగిన కిషన్ నాయక్‌కు పార్టీలో వర్గ విభేధాలు రావడంతో కాంగ్రెస్ పార్టీని వీడి గులాబీ కాండువ కప్పు కున్నాడు.కిషన్ నాయక్ రాకతో టీఆర్ఎస్ పార్టీ కార్య కర్తల్లో జోష్ మొదలది. పార్టీల కు అతీతంగా ఆపద ఉన్నవా రికి సహాయం చేయడంలో ఆ పద బాందవుడిగా నిలిచాడు. నూతన ఎమ్మెల్యే అభ్యర్థిగా నే నావత్ కిషన్ రావాలంటూ గ్రామాల్లో జోరుగా ప్రచారం జరు గుతుంది.రాబోయో స్థా నిక ఎన్నికల్లో సైతం కిషన్‌నాయక్ గ్రామాల్లోకి రావాలని చింతపల్లి మండలంలోని గ్రామాల యువత కోరుతున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో భారీ ఓట్లతో ఓటమి చేసిన చూసినా మాజీ ఎమ్మెల్యేపై ప్రజలు సానుకూలంగ లేరన్న ప్రచారం కూడ జరుగుతుంది.అయితే ఇప్పుడు ఓటర్ల ట్రెండ్ మారింది ప్రజలు కొత్తధనం కోరుతున్నారు.ఇప్పటికే మాజీ ఎమ్మెల్యేను పలు మార్లు గెలిపించాము ఇప్పుడు నూతన ఎమ్మెల్యే అభ్యర్థి కోసం ప్రజలు ఎదురు చూస్తున్నట్లు పుకార్లు షికార్లు కొడుతున్నాయి.టిఆర్ఎస్ పార్టీ బలం పంజుకోవాలంటే రాబోయో అసెంబ్లీ ఎన్నికల్లో నేనావత్ కిషన్ నాయక్ కు ఒక్క అవకాశం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు.కిషన్ నాయక్ రాకతో టీఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం వస్తుందని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**కోదాడ టౌన్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని స్థానిక శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవస్థానంలో ప్రపంచ సృష్టికర్త విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం వేడుకలు ఘనంగా జరిగినాయి ఈ కార్యక్రమం భాగంగా ఉదయం పూట గోవిందమ్మ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములకు అభిషేకాలు మరియు విశ్వకర్మ పూజా కార్యక్రమాలు మరియు యజ్ఞం మహోత్సవం వేడుకలు జరిగినాయి అనంతరం సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం మరియు విశ్వకర్మ యజ్ఞమహాసం కమిటీ వారు మాట్లాడుతూ ప్రపంచ సృష్టికర్త అయిన భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు చేయటం అనేది చాలా ఆనందంగా ఉన్నది ఈ ఒక్క జయంతికి సహకరించిన దాతలకు మరియు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం మరియు విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం కమిటీ భక్తులు పాల్గొన్నారు.

# రైతులను వెంటాడుతున్న యూరియ కష్టాలు

## అదే అదునుగా ఆగ్రో రైతు సేవకేంద్రాలు, ఫెర్టిలైజర్ దుకాణాలు






పెన్ పహాడ్, సెప్టెంబర్17(ప్రజాజ్యోతి): మండల వ్యాప్తంగా గ్రామాల్లోని రైతులకు యూరియా కష్టాలు తీరడంలేదు. యూరియా కోసం రైతులు ఉదయం నుంచి రాత్రి వరకు రైతులు పడిగాపులు కాస్తూ ఒకపక్క ఎదురు చూస్తుంటే మండల పరిధిలోని అనంతరం అడ్డరోడ్డు వద్ద ఉన్న ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో మంగళవారం రోజు వచ్చిన యూరియా అన్లోడ్ చేసుకొని షట్టర్లకు తాళాలు వేసి వెళ్లిపోయారు. ఆ విషయం గ్రహించిన రైతులు వారి ఆధార్ కార్డులు లైన్లో పెట్టి రెండు రోజులుగా ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ఎదుట ఎదురుచూస్తున్న షటరు ఓపెన్ చేయకుండా యూరియా రైతులకు పంపిణీ చేయడంలేదు. ఇదిలా ఉంటే మరోపక్క మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో శ్రేష్ట ఫెర్టిలైజర్స్ దుకాణం వారు వారి దుకాణానికి యూరియా లోడ్ వస్తుందని తెలిసి ఇదే అదునుగా భావించిన యాజమాన్యం రైతుల వద్దనుండి కట్టకు ఐదు వందల రూపాయల చొప్పున ముందుగానే బుధవారం మధ్యాహ్నం రైతుల నుండి డబ్బులు వసూలు చేశారని రైతులు ఏమి చేయాలో తెలవక యూరియా అసలు ఇస్తారా ఇవ్వరా వస్తుందా రాదా అన్న అయోమయంలో ఉన్నారు. దయచేసి సంబంధిత అధికారులు త్వరగా స్పందించి రైతులకు యూరియా ఇబ్బంది కలగకుండా చూడాలని వేడుకుంటున్నారు.

# వల్లభాయ్ పటేల్ వల్లనే తెలంగాణకు విముక్తి

సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి) : అప్పటి కేంద్ర హోం మంత్రిగా పనిచేస్తున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ చేపట్టిన ఆపరేషన్ పోలో తోనే తెలంగాణ ప్రజలకు విముక్తి లభించింది అని సంస్థాన్ నారాయణపురం మండలం బిజెపి అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ కార్యాలయం ముందు జాతీయ ఎండాను ఎగరవేశారు. అనంతరం ప్రధాని మోడీ జన్మదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సిద్ధించిన 11 నెల తర్వాతనే సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య చేపట్టిన అనంతరం నిజాం సర్కార్ ప్రభుత్వానికి లొంగిపోయిందన్నారు. లేదంటే తెలంగాణ సంస్థానాన్ని పాకిస్తాన్ లో



కలిపేవాడని తెలిపారు. తెలంగాణ సంస్థానానికి విమోచన కల్పించిన రోజే ప్రధాని మోడీ జన్మదినం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మోడీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు దానోజు వెంకటాచారి, జిల్లా నాయకులు భాస్కర నరసింహ, వంగరి రఘు, నాయకులు సంపతి సుధాకర్ రెడ్డి, ఎలిజాల శ్రీను, బాసా శ్రీను, ఒడుదు నాగరాజు , బద్దం యాదయ్య గౌడ్, గుడూరు మంజునాథరెడ్డి, సుర్వి లింగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**




లంబాడీల ఆత్మగౌరవ సభకు వేలాదిగా తరలి రావాలని లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి భూక్యా కోట్యా నాయక్ అన్నారు. ఈనెల 19న హైదరాబాద్ లోని ఇందిరా పార్కులో జరిగే లంబాడీల ఆత్మగౌరవ సభ విజయవంతం కోసం ప్రతి ఒక్కరు రావాలని కోరారు. అనంతరం బాలాజీ నగర్ కెఆర్ఆర్ కాలేజీ ఆవరణలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....లంబాడీల వేష,భాషలను,జీవన శైలిని మరియు తెలంగాణ రాష్ట్రంలో అప్పటి లంబాడీల సోషల్ స్టేటస్ ను పరిగణలకు తీసుకుని ఆర్టికల్ 342 ప్రకారం 1976లో పార్లమెంట్లో అమలు చేయటం జరిగింది.. అప్పటికి 20 సంవత్సరాల రిజర్వేషన్ ని బంజారాలు కోల్పోయి ఉన్నారు.. ఆత్మగౌరవ సభ కు వేలాదిగా తరలి రావాలని కోరారు.ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలిగించడం సరికాదని అన్నారు.బ్రిటీష్,నిజాం కాలంలోనే లంబాడీలు ఎస్టీలుగా గుర్తించబడ్డారని చరిత్ర స్పష్టం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బర్మావత్ రాజునాయక్ జిల్లా అధ్యక్షుడు భూక్య రవినాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బానోతు నందలాల్ నాయక్, రాజు నాయక్ ,బానోతు సైదానాయక్ సేవాలాల్ సేన అజ్మీరా వాసునాయక్, కృష్ణ, నాగు, బాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారపక్షంలో ప్రతిపక్షం... రాజగోపాల్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై రకరకాల కామెంట్లు చేస్తూ వస్తున్నారు. తాజాగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ గన్ పార్క్ వద్ద నిరుద్యోగులతో కలిసి నివాళులర్పించి ప్రభుత్వంపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శలకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక రెండు లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని కేవలం 50 వేల మందికి ఉద్యోగాలు మాత్రమే ఇచ్చినట్లు ఆరోపించారు. నిరుద్యోగ యువత తో పెట్టుకున్న దేశాలలో పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుస్తుందన్నారు. నిరుద్యోగులు ఆందోళన చెందవద్దని మీతో మాట్లాడడానికి ఎక్కడికైనా వస్తానంటూ వారికి అభయం ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే మంత్రి పదవి ఇస్తామంటూ కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడంతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వంపై తరచు విమర్శలకు దిగుతుండడం తెలిసిందే. ఇప్పటికే ముఖ్యమంత్రి పదవి తో పాటు నిధులు రెండు రేవంత్ రెడ్డి కేనా అంటూ విమర్శలు ఎక్కు పెట్టిన సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఒక దశలో అన్నదమ్ములు ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి అంటూ ప్రశ్నించారు. 20 మంది ఆంధ్ర కాంట్రాక్టర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చుట్టూ చేరి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపణలు ఎక్కువ పెట్టారు. అవసరమైనప్పుడు వాటిని బయటపెడతానని హెచ్చరించారు. మంత్రి పదవి కోసం ఎంతకాలమైనా ఓపికతో ఉంటానంటూ ఒక దశలో ప్రకటించారు. ట్రిబుల్ ఆర్ రోడ్డు బాధితుల తో సమావేశం ఏర్పాటు చేసి అండగా ఉంటానని అభయం ఇచ్చారు. ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలంటే రాష్ట్ర ప్రభుత్వాన్నే మార్చాలేమో అంటూ వ్యంగ్యాస్త్రాలను ప్రభుత్వం పై సంధించారు. తాజాగా తెలంగాణ విమోచన దినోత్సవం రోజు హైదరాబాద్ గన్ పార్క్ వద్ద నిరుద్యోగుల వైపు నిలబడి ప్రభుత్వంపై పలు ప్రశ్నలు సంధించారు. దీనితో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేసే సరియైన ప్రతిపక్షమే లేదని, అందుకే తానే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నానని రాజగోపాల్ రెడ్డి స్వయంగా సమర్ధించుకున్నారు. సొంత పార్టీ ప్రభుత్వంపైనే రాజగోపాల్ రెడ్డి విమర్శలకు దిగుతుండడంతో రానున్న రోజులలో ఆయన వైఖరి రాజకీయాల్లో ఎటువైపు దారితీస్తుందోనని రాష్ట్రంలోని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**గుండాల సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి)**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమాన్ని గుండాల మండలంలో ఘనంగా నిర్వహించారు. గుండాల మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఎమ్మార్వో హరికృష్ణ ఎంపీడీవో ఆఫీస్ వద్ద ఎంపీడీవో దేవేందర్ రావు కోపరేటివ్ బ్యాంకు వద్ద చైర్మన్ లింగాల బిక్షం ప్రతి గ్రామపంచాయతీలో వివిధ పార్టీ కార్యాలయ వద్ద



పార్టీల అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వివిధ గ్రామపంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు ఈ కార్యక్రమం నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత కీలకమైందని బానిస పాలన నుంచి విముక్తి జరిగిందన్నారు.ఎంతోమంది త్యాగల ఫలితంగా నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కలిగిందన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరులకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంల ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ విలీన దినోత్సవ సంబరాలు



భువనగిరి,సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)

తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి,జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెప్టెంబర్ 17తెలంగాణ చరిత్ర లో కీలకమైన రోజు హైదరాబాద్ సంస్థానం భారత్ యూనియన్ లో చేరి నేటికి 77వసంతాలు పూర్తి చేసుకొని 78వ వసంతం లో అడుగు పెట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా సాయుద్ధ పోరాటం లో ఎంతో మంది రజాకార్లకు వ్యతిరేకం గా పోరాడి తమ ప్రాణాలు కోల్పోయారని వారికి జోహార్లు అని అన్నారు. కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు బిఆర్ఎస్ పార్టీ పట్టణ మరియు మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ జనగాం పాండు బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డికుశంగల రాజు కడారి,వినోద్,తుమ్మల పాండు,తాడూరి బిక్షపతి నువ్వుల సుధాకర్,పెంట నితీష్,నాగారం సూరజ సుభాష్ నాకోటి నాగు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు మండల కన్వీనర్ గా ఎదుళ్ళ సునీత

నాంపల్లి, సెప్టెంబర్,17(ప్రజా జ్యోతి):



సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ అధ్యక్షతన మండల సిఐటియు కన్వీనర్ గా ఏదుళ్ళ సునీత ని ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ మండలంలో సిఐటియు కార్మిక వర్గ సమస్యలపై అన్ని రంగాల కార్మికుల్ని ఐక్యం చేసి ఉద్యమాలకు సిద్ధం చేస్తానని, సిఐటియు బలోపేతానికి కృషి చేస్తాన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

# మహిళా పోలీస్ స్టేషన్ లో ఘనంగా ప్రజా పాలన సంబరాలు

భువనగిరి, సెప్టెంబర్ 17

(ప్రజాజ్యోతి)తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా భువనగిరి మహిళా,పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ అర్జునయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లా డుతూ సెప్టెంబర్ 17 నాడు తెలంగాణ భారత్ లో విలీనం అయిందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్సైలు కృష్ణ ఆండాలు,ఏ ఎస్ ఐ లు రాములు,నుస్రత్ అలీ హెడ్ కానిస్టేబుల్స్ శ్రీనివాస చారి రమేష్,చంద్రమౌళి వెంకటేశ్వర్లు లక్ష్మయ్య కానిస్టేబుల్స్ హరికృష్ణ రాజ శేఖర్,ఉమెన్ కానిస్టేబుల్స్ రజిత,ప్రియాంక సునీత రజియా,హిమంబి లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):

ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాసరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, పలువురు జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, జెడ్పీ సిబ్బంది ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.



# నిస్వార్థంగా దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

## ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్

నల్గొండ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):



స్వీయ క్రమశిక్షణ, నిబద్ధతతో కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం విద్యార్థులను అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరు స్వీయ క్రమశిక్షణతో మెలగాలని, ప్రజా పాలన సాకారానికి ప్రజల భాగస్వామ్యం సైతం అవసరమని సూచించారు. చట్టబద్ధ పాలన, శాసనబద్ధ వ్యవస్థ, ప్రజల హక్కులకు రక్షణ కల్పించేదే నిజమైన ప్రజాస్వామ్యమని అన్నారు. విద్యార్థులు సైతం సమాజం పట్ల స్పృహ కలిగి హక్కులకు విఘాతం కలిగినప్పుడు ప్రశ్నించడానికి సైతం వెరవద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఆచార్య ఆకుల రవి, జి ఉపేందర్ రెడ్డి, హరీష్ కుమార్, డా కె ప్రేమ్సాగర్, మద్దిలేటి, లక్ష్మీ ప్రభ, శ్రీదేవి, దోమల రమేష్, రమావత్ మురళి, మారం వెంకట రమణారెడ్డి, జ్యోతి, రూప, మిరియాల రమేష్ తదితర అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

## జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్





మిర్యాలగూడ, సెప్టెంబర్ 17,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ డివిజన్లో బుధవారం ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాలలో జాతీయ జెండా ఎగరవేసి, జాతీయ గీతాలాపన చేశారు. సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తన కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం పలువురు విద్యార్థినులకు నోట్బుక్స్ పెన్నులు అంద చేశారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రాజీవ్ భవన్) నందు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణకు నిజమైన స్వాతంత్ర దినోత్సవం అని అన్నారు. భారతదేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, నిజాం పాలిత ప్రాంతంగానే తెలంగాణ ఉండేదని, అనంతరం 1948 సెప్టెంబర్ 17న భారత దేశ సమాఖ్యలో తెలంగాణ విలీనం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, దేశిడి శేఖర్ రెడ్డి, పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, పలు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎన్ ఎస్ యు ఐ, ఐ ఎన్ టి యు సి, యూత్ మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన మహిళ శక్తి వంతమైన కుటుంబానికి మూలంఃడాక్టర్ కె వి అరవింద్

నిడమానూరు,సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి మూలం అని నిడమానూరు వైద్యాధికారి డాక్టర్ కె వి అరవింద్ అన్నారు .బుధవారం స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా నిడమనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ అరవింద్ మాట్లాడుతూ నేడు సమాజ అభివృద్ధికి మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైంది. ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటే, ఆమె కుటుంబం శక్తివంతంగా నిలుస్తుంది. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రమ్య,సిహెచ్ వో రమేష్,సుపర్ వైజర్ మేరీ,స్టేలా, హెల్త్ అసిస్టెంట్ సోమయ్య,జలీల్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు సాగుతుంది

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

**చిట్యాల సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే వేముల విదేశం అన్నారు. తెలంగాణ





రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. చిట్యాల మండలంలోని సుంకనపల్లి గ్రామంలో 12 లక్షల రూపాయలతో అంగన్వాడీ భవనం, చిన్నకాపర్తి లో 20లక్షల రూపాయలతో నిర్మించనున్న ఆరోగ్య ఉపకేంద్ర భవనం,12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు ఏపూర్ లో డీఈ సి కంపెనీ వారు నిర్మించిన అంగన్వాడీ భవనం ప్రారంభించారు. అనంతరం ఏపూరి గ్రామంలో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ ఎందరో మహనీయుల పోరాట స్ఫూర్తితో ఆనాడు తెలంగాణలో హైదరాబాద్ విలీనం జరిగిందని రజాకార్లకి ఎదురొడ్డి నిలబడి పోరాటం చేసిన మహనీయులను మరవొద్దని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని నియంత పరిపాలన చేసి 8 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టి అభివృద్ధిని గాలికొదిలేసిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూడలేక ప్రతి పక్షాలు విమర్శలు చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. విమర్శలు చేసేముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. సుంకేనపల్లి నుండి వెల్లంకి వరకు రోడ్డు పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి అయిందని అలాగే గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు కూడా మంజూరు అయ్యాయని రెండింటికి ఒకేసారి శంకుస్థాపన చేస్తానన్నారు. అరెగూడెం గుజ్జ రోడ్డునీ కూడా పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, పి ఆర్ డి ఈ మహేష్, తహసిల్దార్ జి కృష్ణ నాయక్, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, డిప్యూటీ తహసిల్దార్ విజయ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, కాటం వెంకన్న, జనగాం రవీందర్, ఆవుల యాదయ్య, బొంతల అంజి రెడ్డి, కొంపెల్లి వెంకటరెడ్డి, అంతటి నరసింహ, సుర్వి లింగస్వామి, ఆవుల సుందర్,దుబ్బా కుమారస్వామి, దేశ బోయిన మల్లమ్మ, బండ ఆంజనేయులు, బండ లింగస్వామి, అంతటి వెంకటేశం, అద్దెల లింగారెడ్డి, రావుల సైదులు, కక్కిరేణి లింగయ్య, ఐలయ్య, మర్రి లింగయ్య, కిరణ్ శివ శంకర్, పి ఆర్ ఏ ఈ సందీప్ రెడ్డి, సెక్రెటరీ మౌనిక,ఆశా భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భగవాన్ విశ్వకర్మ జయంతి మహోత్సవాలు

నిడమానూరు,సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి): నిడమనూరు మండల కేంద్రంలో శ్రీ భగవాన్ విశ్వకర్మ జయంతి మహోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు .గణపతి పూజ మొదలుకొని విశ్వకర్మ భగవానునికి పూజలు నిర్వహించి.అనంతరం విశ్వనాధుల బ్రహ్మచారి చేతుల మీదుగా విశ్వకర్మ జెండా ఆవిష్కరణ చేశారు.ఈసందర్భంగా మాజీ ఎంపీటీసీ రాణి రమేష్ చారి మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు శివునికి కైలాసగిరి.. బ్రహ్మకు బ్రహ్మలోకం ...విష్ణుకు విష్ణుచక్రం ..తయారుచేసి ఇచ్చినటువంటి మహనీయుడు మనిషి మనుగడకు కావలసిన పనిముట్లు తయారీ చేసి ఇచ్చినటువంటి భగవాన్ విశ్వకర్మ అని మాట్లాడినారు.ఈ కార్యక్రమంలో తుడిమెల్ల రాములు, కాలే వసంతరావు, కన్నె కంటి లింగ చారి ,అనుముల నరసింహ చారి ,కొండోజు కృష్ణమాచారి,జిల్లెపల్లి శంకర్ చారి ,తొడిమెల్ల నాగ చారి, అన్న భీమిని ప్రభాకర్ చారి ,రాఘవాచారి ,కొండోజులక్ష్మణాచారి ,ముజ్జ అనిల్ కుమార్ ,గాయక వాడ లక్ష్మీనారాయ ,తిరుపతాచారి సీతారాములు, పాల్గొన్నారు



# స్వస్థ్ నారి అభియాన్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)భారత ప్రభుత్వం ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం (స్వాస్థ్ నారీ %-% సశక్త్ పరివార్ అభియాన్) కార్యక్రమ దేశ వ్యాప్తంగా 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ 2025 నిర్వహించ బడును.ఈ కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తేది: 17.09.2025 నాడు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్ర మంలో భాగంగా మహిళలకు ఎనిమిది,ప్రత్యేక వైద్య విభాగాల నిపుణులచే వైద్య పరీక్షలు, చికిత్సలు అందించబ డుతున్నాయి.ఈ పథకాన్ని ప్రతి మహిళలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన పిలుపుని చ్చారు.ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబంలోని సభ్యులం దరూ ఆరోగ్యంగా ఉండగలరని ఆయన స్పష్టం చేశారు.అదే విధంగా సందర్భంగా కలెక్టర్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ,జిల్లాలోని మహిళల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ వైద్య శిబిరాలు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,పట్టణ ఆరోగ్య కేంద్రం బస్తి దవాఖానల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, సామజిక ఆరోగ్య కేంద్రాలు,జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లలో ఏర్పాటు చేయడం జరిగినదని చెప్పారు.అలాగే వైద్యాధికారి మనోహర్ మాట్లాడుతూ,మహిళల సాధికారత కోసం రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని చెప్పారు.ఈ పథకంలో భాగంగా స్వాస్థ్ నారీ %-% సశక్త్ పరివార్ అభియాన్ ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లాలో మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఎనిమిది రకాల స్పెషలిస్టు డాక్టర్ల సేవలు అందిస్తున్నామని ఆయన తెలిపారు.ప్రతి మహిళలు ఈ ఆరోగ్య సేవలను వినియోగిం చుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని ఆయన పిలుపునిచ్చారు.



# మహిళల రక్షణే ప్రధాన లక్ష్యం




**చిలుకూరు ,సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో, కోదాడ షీ టీం వారు మండల కేంద్రంలోనీ మహాత్మా జ్యోతిభా పూలే తెలంగాణ రాష్ట్ర వెనకబడిన తరగతుల గురుకుల పాఠశాల మరియు కళాశాలలో షీటీమ్స్, సైబర్ నేరాలపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది కార్యక్రమాన్ని ఉద్దేశించి కోదాడ షి టీమ్ ఎస్ ఐ మల్లేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకపోవడం బాధాకరం




**కోదాడ టౌన్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

ఉద్యోగ విరమణ పొంది ఏడాది కాలం పూర్తి అయిన నేటి వరకు ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ మంజూరు చేయకపోవడం బాధాకరమని 2024 రిటైర్మెంట్ ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు పొనుగోటి కోటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కోదాడ పట్టణంలోని బాలుర హైస్కూల్ నందు తోటి ఉద్యోగులతో కలిసి నిరసన తెలిపి మాట్లాడారు. ఉద్యోగ విరమణ చేసి కుటుంబ బాధ్యతలు, అనారోగ్యాలతో బాధపడుతున్న రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ రాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. సమావేశంలో సంఘ అధ్యక్షులు పొనుగోటి కోటయ్య, షేక్ హుస్సేన్, మణిరాం, అప్పిరెడ్డి, భద్రారెడ్డి, జయమ్మ, అరుణ, బాలేమియా ఆర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహ సంక్షేమ హాస్టల్స్ సూర్యాపేట జిల్లా కమిటీ ఎన్నిక



కోదాడ టౌన్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా ప్రభుత్వ వసతిగృహ సంక్షేమ హాస్టల్స్ నూతన కార్యవర్గాన్ని బుధవారం కోదాడ పట్టణంలోని టీఎన్జీవో భవనంలో ఆ సంఘ సూర్యపేట జిల్లా అధ్యక్షులు షేక్ జానీ మియా, సెక్రటరీ దున్నా శ్యామ్ ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కోదాడకు చెందిన చిత్తలూరి పద్మ, అసోసియేట్ అధ్యక్షులుగా వి పద్మమ్మ, వైస్ ప్రెసిడెంట్లుగా నాగేందర్, అంజయ్య లతీమున్, కవిత, మమత లతో పటు సెక్రటరీలుగా ముత్యాల రావు, భాస్కర్, రవి,వాణి జోత్స్న,సరితా, సాయిరాం లతో పాటు తదితర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి నియామక పత్రాలు ఇచ్చి ఘనంగా సన్మానించారు.

# ఈ తహసీల్దార్ కార్యాలయంలో మళ్ళీ ఏమి జరుగుతుంది...?

### ఉద్యోగం ఒకరిది... డ్యూటీ లో మరొకరు..!

### మళ్ళీ వసులా పర్వం కొనసాగుతుందా...?

### స్వీపర్ చేతిలో ఆఫీస్ ఫైల్స్...?



**నడిగూడెం, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి:**

మండల తహసీల్దార్ కార్యాలయం అవినీతి కంపు కొడుతుందని మూడు నెలల క్రితం పలు పత్రిక లో వచ్చిన కథనాలకు స్పందించిన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాటి తహసీల్దార్ కార్యాలయం లోని ముగ్గురు సిబ్బంది కి షాకాజ్ నోటీసులతో పాటు ఈ కార్యాలయం లో పని చేస్తున్న షాడో లను తొలిగించి నిజమైన కార్యాలయ సిబ్బంది తో పనులు జరిపించారు.కానీ మండలానికి నూతన తహసీల్దార్ వచ్చిన వెంటనే మళ్ళీ షాడో లు కార్యాలయం లో అడుగుపెట్టడం తో రెగ్యులర్ సిబ్బంది షాడో లతో కలిసి ఉండలేక మళ్ళీ మన పరిస్థితి మొదటికే వచ్చిందని చర్చించుకుంటున్నట్లు సమాచారం.ఉద్యోగం ఒకరిది,డ్యూటీ కి మరొకరు రావడం ఆ స్థానం లో కూర్చునే హోదా లేకపోయిన ఆ కుర్చీ లలో కూర్చొని క్రింది సిబ్బంది నీ ఇబ్బంది పెడుతున్నట్లు తెలుస్తుంది.మళ్ళీ ఈ కార్యాలయం లో పాత కథ నడిస్తే కార్యాలయానికి వచ్చే ప్రజల జేబు లకు చిల్లులు పడటం ఖాయమని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. తక్షణమే తహసీల్దార్ స్పందించి నిజమైన ఉద్యోగులు కార్యాలయం లోకి వచ్చేలాగా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.ఈ కథనం పై తహసీల్దార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి మరి...!

## ఆరోగ్య మహిళా కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



**కోదాడ టౌన్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

ఆరోగ్య మహిళ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్య మహిళ, శక్తివంతమైన కుటుంబం) కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అన్ని ఆరోగ్య కేంద్రాల యందు ప్రత్యేక మహిళా ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి,ప్రత్యేక వైద్య నిపుణులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడతాయని అన్నారు.వైద్యశిబిరాల్లో నేత్ర, దంత, చర్మ, చెవి, ముక్కు, గొంతు, ప్రసూతి, దెర్మటాలజీ, సైక్రియాట్రిస్ట్ వైద్య నిపుణులు పాల్గొని సేవలందిస్తారని బీపీ, షుగర్, క్యాన్సర్, టీబీ, హిమోగ్లోబిన్, నేత్ర, గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు.అవసరమైన మందులను అక్కడికక్కడే అందజేస్తారని రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తారని అలాగే మహిళలకు రక్త హీనతకు గురి కాకుండా ఉండేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తారని అలాగే అవసరమైన మందులను కూడా వైద్యశిబిరంలో పంపిణీ చేస్తారని ఇట్టి అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సూర్యనారాయణ, ఏరియా హాస్పిటల్ సూపరిటీడెంట్ దశరద నాయక్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ జయమనోహరి, తహసిల్దార్ వాజిద్ అలీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి,జనరల్ మెడిసిన్ డాక్టర్ మాధవ్ కుమార్,ఇమ్యూనైజేషన్ డాక్టర్ లక్ష్మణ్, ఈ ఎన్ టి డాక్టర్లు నరసింహ, రాజేష్,అప్తమాలజీ డాక్టర్ నాగమణి, సైకియాట్రిక్ డాక్టర్ స్రవంతి, జనరల్ సర్జెన్ డాక్టర్ వైష్ణవి, పల్మనాలజిస్ట్ డాక్టర్ వెంకట పాపిరెడ్డి, ఆయుష్ డాక్టర్ ఫారహిన్, కిశోర బాలికల డాక్టర్ శైలజ, ఓ బి జి డిపార్ట్మెంట్ డాక్టర్ పద్మావతి,ఆరోగ్య మిత్ర తిరపతమ్మ,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

నాంపల్లి, సెప్టెంబర్,17(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దాచేపల్లి అధ్యక్షతన తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చౌరస్తాలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు సందర్భంగా బాణాసంచా కాల్చి,కేక్ కటి చేసి స్వీట్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ



తెలంగాణకు సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో నిజాం మెడలు వంచి హైదరాబాద్ రాజధానిగా స్వాతంత్ర ఫలాలని అందించారు అన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలో విశ్వగురు దిశగా నిరంతరం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది అన్నారు. యువకులు సర్దార్ పటేల్ ని, నరేంద్ర మోడీ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల గిరిబాబు, పానగంటి మహేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, ప్రధాన కార్యదర్శి పొలగోని శ్రీకాంత్, హరిసేటు, లాల్య, ప్రవీణ్, సాంబశివా, నాంపల్లి శంకర్, శివ, నాగరాజు,శంకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 14 జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహణ....

**మోతె సెప్టెంబర్ 17( ప్రజా జ్యోతి ):**



మోతె మండలం నామవరం గ్రామంలోని %గ్లాఌ% పాఠశాలలో కీసర సత్యనారాయణ రెడ్డి, కీసర వినీత్ రెడ్డి గార్ల జ్ఞాపకార్థంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్%-%14, అండర్%-%17 బాలురు %-% బాలికల సూర్యాపేట జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమై, అదే రోజున విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీల నిర్వహణ దాతగా కీసర విజయపాల్ రెడ్డి వ్యవహరించారు. ప్రారంభ కార్యక్రమానికి ఎమ్మార్వో వెంకన్న, ఎంపిడిఓ ఆంజనేయులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంతోష్ రెడ్డి హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు.
ముగింపు వేడుకలో అండర్%-%14, అండర్%-%17 బాలికల విభాగంలో ప్రథమ స్థానాన్ని కోదాడ నియోజకవర్గ జట్టు, ద్వితీయ స్థానాన్ని హుజూర్నగర్ నియోజకవర్గ జట్టు గెలుచుకున్నాయి. బాలుర విభాగంలో అండర్%-%14 కేటగిరీలో ప్రథమ స్థానం హుజూర్నగర్ నియోజకవర్గ జట్టు, ద్వితీయ స్థానం తుంగతుర్తి నియోజకవర్గ జట్టు కైవసం చేసుకున్నాయి. విజేత జట్లకు బహుమతులు అందజేస్తూ క్రీడలతో విద్యార్థులు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యాన్ని పెంపొందించుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు :



చౌటుప్పల్, సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి ) కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులు కష్ట పడి చదువుకోవాలని చౌటుప్పల్ ఎస్సై నరసింహారెడ్డి అన్నారు.చౌటుప్పల్ మండలం జై కేసారం ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ ఆర్ పరిశ్రమ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టేషనరీ డ్రాయింగ్ బుక్స్, డిక్షనరీలు, కాపీ రైటింగ్ బుక్స్,ఆట వస్తువుల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ లు నర్సిరెడ్డి రెడ్డి, అజయ్ భార్గవ్ లు హాజరయ్యారు. విద్యార్థులకు స్టేషనరీ డ్రాయింగ్ బుక్స్, డిక్షనరీలు, కాపీ రైటింగ్ బుక్స్,ఆట వస్తువులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎస్ ఐ నర్సిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు గత 13 సంవత్సరాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ఎస్సార్ ల్యాబ్ పరిశ్రమ యాజమాన్యం ను అభినందించారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ పరిశ్రమ మేనేజర్ వెంకటేశ్వ రరావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యుడు శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏకే రమాదేవి, ఉపాధ్యాయుడు వెంకటేశం, ఏమ్సీ చైర్మన్ దీప, మాజీ సర్పంచ్ కొర్పూరు సైదులు, గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

## విగ్రహం ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,రూరల్ సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి)
భువనగిరి మండలం బోల్లెపల్లి గ్రామంలో, తెలంగాణ సాయుద పోరాట యోదుడు మాజీ యంపి కీ,శే,రావి నారాయణ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిశ్క రించిన ఎమ్మెల్యే కుంభం, అనిల్ కుమార్ రెడ్డి యంపి చామల,కిరణ్ కుమార్ రెడ్డి, కలెక్టర్ హనుమంత రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరియు,ఎంపి మాట్లాడుతూతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలోవిద్యార్థి దశలో రావి నారాయణరెడ్డి తొలిదశలో ఆంధ్రమహాసభ, ఆంధ్రజనసంఘం ఏర్పరిచిన సాంస్కృతిక చైతన్యం వల్ల ప్రభావితమైనాడు నిజాం పరిపాలనలో,తెలంగాణాలో రాజకీయ చైతన్యం లేని స్థితిలోనే ఆయన పోరాటాన్ని ప్రారంభించాడు రెడ్డి హాస్టల్ విద్యార్థిగా ఉండగానే అప్పటి నిజాం కళాశాల విద్యార్థి అయిన బద్దం యెల్లారెడ్డితో కలసి,1930 సంవత్సరంలో దేశవ్యాప్తంగా జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో కాకినాడ వెళ్లి మరీ పాల్గొన్నాడు. 1931లో హరిజన సేవాసంఘాన్ని నెలకొల్పి దాని ప్రధాన కార్యదర్శి హోదాలో హైదరాబాద్ రాష్ట్రవ్యాప్తంగా 100 పాఠశాలలు ప్రారంభిం చాడు రెండు వసతి గృహాలను నిర్వహించాడు.1930లో బ్రిటిష్ ప్రభుత్వం మహాత్మా గాంధీని అరెస్టు చేయగా,దానికి నిరసనగా హైదరాబాద్లోని హస్మద్ గంజ్లో ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఆయన ప్రసంగించాడు. బ్రిటిష్ ప్రభుత్వం చేపట్టిన ప్రజావ్యతిరేక చర్యల్ని తీవ్రంగా ఖండిస్తూ మాట్లాడాడు. హైదరాబాద్ సంస్థానంలో బ్రిటిష్ అధికారిగా వ్యవహరించే బ్రిటిష్ రెసిడెంట్, తన గూఢచారుల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకుని, కొత్వాల్ రాజబహదూర్ వెంకట రామారెడ్డిని ఇంటికి పిలిపించి రావి నారాయణ రెడ్డిని హెచ్చరించ వలసిందిగా సూచించాడు.పాతికేళ్ళ ప్రాయంలోపుగానే దేశభక్తి, రాజకీయ పోరాటం పట్ల దృఢచిత్తాన్ని ఏర్పరుచు కున్న గొప్ప మానవతావాది రావి నారాయణరెడ్డి అని అన్నారు.



# డివిజన్ స్థాయి క్రీడలకు ఆక్స్ఫర్డ్ విద్యార్థులు

**చిట్యాల సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఈరోజు, రేపు (18, 19 తేదీలలో)నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జరిగే ఎస్ జి ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) డివిజన్ స్థాయి క్రీడల్లో భాగంగా కబడ్డీ, వాలీబాల్ క్రీడలకు గాను నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణానికి చెందిన ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులు 9 మంది ఎంపికయ్యారు. గత నెల 25, 26 తేదీలలో మండలంలోని పెద్ద కాపర్తి హైస్కూల్లో నిర్వహించిన మండల స్థాయి క్రీడల పోటీలు మరియు ఎంపిక ప్రక్రియలో విద్యార్థులు డివిజన్ స్థాయికి ఎంపికయ్యారు. అండర్ 17 కబడ్డీ క్రీడలో బాలికల విభాగంలో చేకూరి శ్రావ్య, పోలేపల్లి శ్రీవల్లి, నమ్రత లు ఎంపిక కాగా ,అండర్ 14 కబడ్డీ క్రీడలో బత్తుల నిహారిక, పి ఐశ్వర్య, పోలేపల్లి వర్షిత లు ఎంపికయ్యారు. అండర్ 17 బాలుర



విభాగంలో పొట్లపల్లి మణికంఠ, షేక్ రహీద్ అన్వర్ లు ఎంపికయ్యారు. వాలీబాల్ క్రీడలో అండర్ 14 బాలుర విభాగంలో గుండెబోయిన సాయి ప్రణీత్ ఎంపికయ్యారు. డివిజన్ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను పాఠశాల కరస్పాండెంట్ పెద్ది నరేందర్ అభినందనలు తెలియజేశారు. డివిజన్ స్థాయి క్రీడల్లో విద్యార్థులు రాణించాలని ఆయన ఆకాక్షించారు.

## మండలంలో మౌలిక సమస్యలన్నీ పరిష్కరించాలి .



**నడిగూడెం, సెప్టెంబర్ 17 ,ప్రజా జ్యోతి:**

సిపిఎం ప్రజా పోరుబాటలో భాగంగా మండలంలో సర్వే నిర్వహించి గుర్తించిన సమస్యలు పరిష్కా రించాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. ఈరోజు తహశీల్ ఆఫీస్ ముందు జరిగిన ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ సిపిఎం ప్రజా పోరుబాటలోలి భాగంగా ఆగస్టు 28వ తారీకు నుండి సెప్టెంబర్ 16 తారీకు వరకు మండలంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారా యణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు నాయకత్వంలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో వచ్చిన ప్రజా సమస్యల్ని పరిష్కరించడం కొరకు పై అధికారులకు తెలియజేసి ప్రజా సమస్యలు పరిష్కరించరాగాలని వారన్నారు.

### తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

గుండాల సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):
గుండాల మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు పింగళి విజయభాస్కర్ రెడ్డి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా గుండాల మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి భువనగిరి పార్లమెంట్ నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి జిల్లా కోశాధికారి మండల ఇన్చార్జ్ గుజ్జ సోమ నరసయ్య జిల్లా కౌన్సిలర్ మెంబర్ చెడ నాగయ్య మండల ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి మండల వైస్ ప్రెసిడెంట్ బుక్క చంద్రశేఖర్ వెంపటి సురేష్ మోకు దయాకర్ రెడ్డి బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి మండల కోశాధికారి పరమేశ్వరి మండల కార్యదర్శి కుక్కల కృష్ణ మల్లేష్ పంజాల బాలరాజు మాజీ మండల అధ్యక్షులు బిక్కిరెడ్డి మదమోహన్ రెడ్డి మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ దోర్నం రమేష్ బిజెపి సీనియర్ నాయకులు బొడ్డుపల్లి నరేష్ అవినాష్ రెడ్డి యామగాని బాలయ్య మల్లారెడ్డి ఎండి వజీర్ కార్తీక్ సింగారం సోమ్రాజు గంగాపురం బూతు అధ్యక్షులు గొల్లపల్లి సురేష్ గుండాల బూత్ అధ్యక్షులు నల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ విమోచన సందర్భంగా పోలీస్ స్టేషన్ లో జెండా ఆవిష్కరణ చేసిన ఎస్సై వెంకట్ రెడ్డి



**అడ్డగూడూరు సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి).-.**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా పోలీస్ సంప్రదాయం ప్రకారం పోలీస్ సిబ్బందితో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేసిన ఎస్సై వెంకట్ రెడ్డి ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత : పాల్వాయి రమాదేవి

**చౌటుప్పల్, సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి )**



ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని దండు మల్కాపురం పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమాదేవి అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు.

### రైతులను వెంటాడుతున్న యూరియ కష్టాలు... -తోపులాటతో ఇబ్బందులు పడ్డ మహిళ రైతులు

నిడమనూరు ,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి): మండల వ్యాప్తంగా గ్రామాల్లోని రైతులకు యూరియా కష్టాలు తీరడంలేదు. బుధవారం పలు గ్రామాల నుంచి రైతులు యూరియా టోకెన్ల కోసం మండల కేంద్రంలోని రైతు వేధిక వద్దకు ఉదయం 5 గంటల నుంచి వచ్చి



వరుసలో నిలబడ్డారు. రైతులు ఎక్కువగా రావడంతో పోలీసులు రైతులను అదుపు చేయడంలో నిర్లక్ష్యంగా ఉండడంతో మహిళ రైతులు నిలబడి ఉన్న వరుసలో తోపులాట జరిగింది. దీంతో పలువురు మహిళ రైతులు స్పృహ కోల్పోయే సంఘటనలు చోటుచేసుకున్నాయి. టోకెన్ల కోసం కిటికి నుంచి చేతులు లోపలికి ఉంచడం వల్ల తోపులాటలో చేతులు బయటకు తీయరాక ఇబ్బందులు పడ్డారు. మహిళ పోలీసులు ఉన్నా రైతులను పట్టించుకోవడంలేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద పటిష్ట భద్ర ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

## యూరియా విక్రయంలో రైతులకు ఇబ్బందులు కలిగించవద్దు : ఏడిఏ.



**నడిగూడెం, సెప్టెంబర్ 17 ,ప్రజా జ్యోతి:**

ఎరువుల పంపిణీ విషయంలో రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని కోదాడ డివిజన్ వ్యవసాయ అధికారి ప్రశాంతి అన్నారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయం, శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహ ఫెర్టిలైజర్స్ ఎరువుల దుకాణంలో ఎరువుల విక్రయముల విషయంపై తనిఖీలు చేశారు. ఈ మాట్లాడుతూ రైతులెవరు ఎరువుల విషయంలో ఆందోళన చెందవద్దని తగినంత యూరియా దిగుమతి అవుతుందని తెలిపారు. అనంతరం స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి అజయ్ కుమార్, ఏఈఓ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**నల్గొండ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు అధికారులకు, సిబ్బందికి మరియు జిల్లా ప్రజలందరికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ,హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో ఉండేదనీ,ఆనాటి కేంద్ర హోమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో విజయవంతమై, అప్పటి నిజాంరాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1948 సెప్టెంబర్ హైదరాబాద్ సంస్థానం. భారత యూనియన్ లో అంతర్భాగం అనిప్రకటించడం జరిగింది. కావున ఈ రోజును మనం "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం" గా జరుపుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,యస్బి డీఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు,సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ ,ఏ.ఓ శ్రీనివాస్ సీఐలు, ఆర్.ఐలు,ఎస్.ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# జాతీయ జెండా ఎగరవేయమని మాకు అధికారులు ఎవరూ చెప్పలేదే..?

## అయినా ఈరోజు ఏముంది నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చిన కార్యాలయ ఉద్యోగి




**నల్గొండ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి)**

జాతీయ జెండా ఎగురవేయాలని అధికారులు ఎవరూ మాకు చెప్పలేదే అయినా బుధవారం ఏముంది అంటూ నల్లగొండ డ్రగ్స్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయ ఉద్యోగి మీడియా సిబ్బందితో నిర్లక్ష్యంగా వ్యవహరించారు. సెప్టెంబర్ 17న ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలను నిర్వహించింది. దీంట్లో భాగంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎగరవేయాలని స్పష్టంగా ఆదేశాలు ఇచ్చింది. కానీ ఈ ఆదేశాలు మాత్రం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఔషధ నియంత్రణ శాఖ ఏడి కార్యాలయం సిబ్బందికి మాత్రం వర్తించలేదు. తమ కార్యాలయం సందులో ఎవరికీ కనిపించని విధంగా పై అంతస్తులో ఉండడం వల్ల తమ కార్యాలయాన్ని ఎవరూ గమనించలేరు అనుకున్నారో ఏమో కానీ ఏడీ కార్యాలయం సిబ్బంది మాత్రం జాతీయ జెండాను ఎగరవేయలేదు. డ్రగ్ కంట్రోల్ ఏడి కార్యాలయం ఎదుట జాతీయ జెండా ఎగరవేయలేదన్న సమాచారం మేరకు కార్యాలయానికి వెళ్లిన మీడియా ప్రతినిధులకు కార్యాలయంలో ఏ ఒక్క సిబ్బంది కనిపించలేదు. ఫోన్ ద్వారా మీడియా ప్రతినిధి ఒకరు కార్యాలయ ఉద్యోగికి ఫోన్ చేసి వివరణ అడగగా ఆయన దురుసుగా సమాధానం చెప్పడమే కాకుండా పనిలో పనిగా మీరు పేపర్ లో రాసుకోండి అంటూ ఉచిత సలహా కూడా ఇచ్చారు. దీన్నిబట్టి ఆయన కార్యాలయ విధులను ఎంత బాగా ఎంత నిబద్ధతతో నిర్వహిస్తున్నాడో అర్థమవుతుంది. ఈ కార్యాలయంలో పనిచేసే ఈ ఉద్యోగి దీర్ఘకాలికంగా స్థాన చలనం లేకుండా ఇక్కడే విధులు నిర్వహిస్తూ పై అధికారులను డమ్మీలుగా చేసి కార్యాలయంలో కర్ర పెత్తనం చేస్తున్నట్లు కార్యాలయం పై వివిధ పనుల కోసం వచ్చే మెడికల్ షాప్ ల యజమానులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు విధి నిర్వహణలో భాగంగా బయటకు వెళ్ళినప్పుడు కార్యాలయంకు వచ్చే వ్యాపారులపై తన నోటి దురుసుతనంతో ఇబ్బందులు పెడుతున్నాడని ఇప్పటికే పలువురు వ్యాపారులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి కార్యాలయం ఎదుట జాతీయ జెండానుఎగరవేయని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కలెక్టర్ ను కోరుతున్నారు.

**పని ఒత్తిడితో జెండాను ఆవిష్కరించలేదు : డ్రగ్ ఇన్స్పెక్టర్ రంజిత్**

పని ఒత్తిడి కారణంగా బుధవారం నల్లగొండలోని ఔషధ నియంత్రణ ఏడి కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించలేకపోయామని జిల్లా ఔషధ నియంత్రణ అధికారి రంజిత్ చెప్పారు.

# వర్ధమానుకోట గ్రామంలో విరాట్ విశ్వకర్మ జయంతీ వేడుకలు.

**నాగారం సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి.**



మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలోని శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో సకల చరాచర జగత్తుకు ఆది పురుషుడైన విశ్వకర్మ భగవానుడి జయంతీ వేడుకలను ఆలయ కమిటీ ఆద్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి, విశకర్మ పతాకావిష్కరణ చేశారు. అలాగే గ్రామానికి చెందిన క్రీశే. సైరెడ్డి పిచ్చిరెడ్డి%-%లక్ష్మమ్మల జ్ఞాపకార్థం వారి పెద్ద కుమారుడు సైరెడ్డి మల్లారెడ్డి వసంతాదేవి దంపతులు స్వామి, అమ్మవార్లకు రూ.1.50లక్షల విలువ గల వెండి కిరిటాలను బహుకరించారు. అనంతరం ఆలయంలో హెూమం, 400 అన్నదానం మందికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మేడోజు పోతులూర చారి, బొల్లు వీరయ్య, ఆకుల వెంకటయ్య, మేడోజు రాంబ్రహ్మాం, మేడోజు ఆంజనేయులు, ఆకుల శ్రీనివాస్, మామిడి సత్యనారాయణ, బాణాల పోతులూరాచారి, కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)**

భూమికోసం, భుక్తి కోసం కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం దొరలకు, జాగిర్దారులకు, నిజాంప్రభువు ఫ్యూడల్ పాలనకు వ్యతిరేకంగా భూమి పంచాలనీ, సబ్బండకులాలు వెట్టిచాకిరీ నుండి విముక్తి కావాలనీ, మహిళలపై లైంగికదాడులు అంతం కావాలనీ రాచరిక విముక్తి కోసం సాగిన మహత్తర తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటపు వారసులు కమ్యూనిస్టులేనని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా అన్నారు. బుధవారం భూదాన్ పోచంపల్లి మండలంలోని పిల్లాయపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా కళ్లెం వీరారెడ్డి, బీరెడ్డి రాంరెడ్డి, కొమ్ము వెంకయ్య, కోమ్మన పెంటయ్య, వడ్ల యాదగిరి, గోశిక వెంకటయ్య, చింతపట్ల మల్లయ్య స్మారక స్థూపానికి సీపీఎం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ఈ పోరాటంలో పదిలక్షల ఎకరాల భూమి పేదలకు పంచ్చబడిందని, 3000 గ్రామాలలో ప్రజలు విముక్తి చెందారని, గ్రామ స్వరాజ్యాలు ఏర్పడ్డాయని అన్నారు. ఆర్ఎస్ఎస్ చరిత్రని వక్రీకరిస్తున్నారని ఉన్నారు. ఈ మతోన్మాద బిజెపి తప్పులను ప్రజలు తిప్పి కొట్టాలని నర్సింహ పిలుపునిచ్చారు. సిపిఎం డివిజన్ మాజీ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధులు అనేక భూ పోరాటాలు నడిపి పేదలకు భూమి పంచారని, అందరికీ చదువు రావాలని ఉద్దేశంతో రాత్రి పాఠశాలలు పెట్టి ప్రజలను చైతన్యవంతం చేశారని, కులవివక్ష సామాజిక అనిచివేతకు వ్యతిరేకంగా వెట్టిచాకిరి రూపుమాపడం కోసం తమ ప్రాణాలను కూడా తృణప్రాయంగా అర్పించారని చెప్పారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

**నల్గొండ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి)**

బిజెపి నల్లగొండ మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రక్తదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా డా.నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ.. విశ్వగురు దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ,శత్రువులకు దడపుట్టిస్తు ప్రపంచంలో భారత దేశాన్ని అగ్రరాజ్యంగా నిలపడానికి శక్తివంచన లేకుండా నిరంతరం కృషి చేస్తున్న మన మోడీ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. మోడీ మన దేశానికి ప్రధానిగా ఉండడం ,మోడీ పరివారంలో మన సభ్యులుగా పనిచేస్తున్నందుక ్మనకెంతో గర్వకారణమని అన్నారు.జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరంలో సుమారు 18 మంది కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగ స్వా మి,మండల ప్రధాన కార్యదర్శి సురుకంటి వెంకటరెడ్డి,మండల ఉపా ధ్యక్షులు చింతపల్లి వెంకన్న,నాయకులు నారగొని బుచ్చిరా ములు,పోతేపాక శంకర్,మేకల అనిల్ కుమార్, పనస సురేష్ గౌడ్, ఆలకుంట్ల సునీల్,గొడ్ల అశోక్,తదితరులు పాల్గొన్నారు.



# బ్రతికి ఉండగానే సమాధి కట్టుకున్న కామ్రేడ్ సుంకర నర్సయ్య



అడ్డగూడూరు సెప్టెంబర్17 (ప్రజా జ్యోతి)–.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలో భాగంగా అడ్డగుడూర్ మండలంలోని లక్ష్మీదేవి కాల్వ గ్రామంలో మండల పర్యటనలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించాడం జరిగింది అదే విధంగా అమరులైన కుటుంబాలకు బట్టలు పెట్టి సన్మానించడం జరిగింది అనంతరం మండల పర్యటనలో భాగంగా లక్ష్మీ దేవి కాల్వ,కోతమర్తి గట్టుసింగరం గ్రామంలో ఉన్న అమరవీరుల స్మారక స్థూపాలకు పులమాలలతో ఘనంగా శ్రద్ధాంజలు ఘటించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉదేశించి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,ఫైళ్ల యాదిరెడ్డి,సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ అడ్డగుడూర్ మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో సాయుధ రైతాంగ పోరాటం జరిగింది ఎంతో మంది అమరులైనరు అన్ని అన్నారు అమరులైన వారందరు పేద ప్రజలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, దున్నే వాడికి భూమి,పండించిన వాడికే పంట అన్ని రాజకరులను ఎదురించిన ఘనత కమ్యూనిస్టు నాయకులకు ఉందని అన్నారు అలాంటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని మతోన్మాదులు మేమే చేసినం అన్ని చెప్పుకోవడం సిగ్గు చెట్టని అన్ని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వళ్ళంబట్ల శ్రీనివాసరావు, బండి నర్సింహా స్వామి, ఆకుల సోమల్లు,మామిడ్ల నర్సయ్య,యాదగిరి,బండి యాదయ్య,నీలగిరి భారతమ్మ,అంతయ్య,పరెపటి మూతిలింగం ,నల్లమల దేవయ్య, నీలగిరి శ్రీను,ఆకుల యాదయ్య,బండి దేవుని సోమయ్య,కన్నెబియిన పెద్ద మల్లయ్య,జీడికల్లు, పక భిక్షం, కొలుగురి రాములు తదితరులు పాల్గొన్నారు.

# సంచార జాతుల ఐక్యతకు కృషి చేస్తాం



భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)

తెలంగాణ సంచార జాతుల ఐక్యతకు నిరంతరం కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు చిన్నబత్తిని బుద్ధ యాదగిరి అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా సంచార జాతుల జిల్లా అధ్యక్షుడు బత్తుల సింహాద్రి ఆధ్వర్యంలో పోచంపల్లి నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడుగా చిన్నబత్తిని బుద్ధ యాదగిరి, గౌరవ అధ్యక్షులు సందూరు తిరుపతయ్య, ఉపాధ్యక్షుడు పోవనం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చేని సతీష్ కుమార్, కోశాధికారి కంసాని యాదగిరి ఎన్నికయ్యారు. నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గరిడేపల్లి,సెప్టెంబర్ 17,(ప్రజా జ్యోతి):

మండల కేంద్రమైన గరిడేపల్లి గ్రామ శివారులో ఎంవిఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. నేరేడుచర్ల మండలం ఫతేపురం గ్రామానికి చెందిన ఊరే శ్రీనివాస్ (50) పొనుగోడు గ్రామం నుంచి గరిడేపల్లి వైపుకు వస్తుండగా ప్రమాదవశాత్తు ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. చనిపోయిన శ్రీనివాస్ కు భార్య ఒక కూతురు ఉన్నారు. అత్తగారి ఊరైన పొనుగోడు గ్రామానికి వెళ్లి తిరిగి ఫతేపురం గ్రామానికి వస్తుండగా గరిడేపల్లి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీనివాస్ మరణించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్ తెలిపారు.

## ఎం ఎన్ జె క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాంపు

పెన్ పహాడ్ సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):

మండల పరిధిలోని అని రెడ్డిగూడెం గ్రామంలో హైదరాబాద్ ఎం ఎన్ జే,క్యాన్సర్ హాస్పిటల్ వైద్య నిపుణులు నిర్వహించిన పరీక్షలకు మంచి స్పందన వచ్చిందని ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. రోటరీక్లబ్ ఎం ఎన్ జె,క్యాన్సర్ హాస్పిటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో బుధవారం పెన్ పహాడ్ మండలం మాచారం గ్రామ ఆవాస అనిరెడ్డిగూడెంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు.వంద మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించటం చాలా అభినందనీయం అన్నారు. ఆరోగ్యమై మహాభాగ్యం అనే సూత్రాన్ని అందరూ పాటించి పౌష్టిక ఆహారాన్ని భుజిస్తూ వ్యాయామం చేస్తూ దినచర్యలో ఆరోగ్యం పై కనీస జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈరోజు వైద్యపరీక్షలు నిర్వహించుకున్న వారి రిపోర్టులను ల్యాబ్ కు పంపి నిర్ధారణ అయిన వారికి ఏమైనా ఇబ్బంది ఉన్నట్లయితే ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపినారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ చైర్మన్ జూలకంటి యోగేష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఈర్లల్ మీనాక్షి ,జూలకంటి జగన్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి జోగిరెడ్డి, దుర్గారెడ్డి ,యోగేశ్వర్ రెడ్డి , డాక్టర్ సాహితీ, కోఆర్డినేటర్ సి ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# డెక్కన్ సిమెంట్స్ కర్మాగారం లో స్వచ్ఛ్ భారత్ మిషన్ కార్యక్రమం

పాలక వీడు, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):



సూర్యాపేట జిల్లా , పాలకవీడు మండలం, భవానిపురం డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం లో భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా స్వచ్ఛతా హీ సేవ 2025 కార్యక్రమాన్ని డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వర్క్స్ ఎస్. శ్రీనివాసరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రత అనేది మన ఇల్లు, పరిసరాలు, మనం శుభ్రంగా ఉండటమే కాదు అది మన జీవన విధానాల సంస్కృతిని అందరికి తెలియచేసి ఇతరులకు స్ఫూర్తినిచ్చే సాధనమని, ఒక విధంగా మనం ప్రకృతికి, దేశానికి చేసే సేవ అని తెలియచేసారు మరియు కార్మికులు ఉద్యోగులతో కలిసి స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేసి, సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 31 వరకు జరిగే వివిధ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ చురుగ్గా పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ (పి %డ% ఎ) ఎస్ నాగమల్లేశ్వరరావు , జనరల్ మేనేజర్ మైన్స్ డి కళ్యాణ చక్రవర్తి ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



నార్కట్ పల్లి, సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి): మండల పరిధిలోని 12వ వార్డులో సీసీ రోడ్డుపనులకు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మంటిపల్లి శీను, జేరిపోతుల భరత్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, గాయం శ్యాంసుందర్ సుందర్ రెడ్డి, బ్రహ్మణపురం సత్యనారాయణ, బింగి కొండయ్య, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

పెన్ పహాడ్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):



మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కస్తాల గోపికృష్ణ, తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ధారావత్ లాలు నాయక్ ,మండలపరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాములు,వారి సిబ్బందితో కలిసి జాతీయ జెండా ఎగరవేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంతానికి విమోచన కలిగించిన అమరవీరులను స్మరించుకొని నివాళులర్పించారు.

### కొత్తపల్లి గీత కార్మిక సంఘం అధ్యక్షుడుగా నర్సింగ్ శ్రీను



హాలియా,సెప్టెంబర్17(ప్రజా జ్యోతి) : కొత్తపల్లి గ్రామ కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడిగా నర్సింగ్ శ్రీను ఉపాధ్యక్షులుగా బాల బోయిన బ్రహ్మయ్య కార్యదర్శిగా ఐతగాని రవి తదితరులు ఎన్నికయ్యారు. బుధవారం గ్రామంలో జరిగిన కార్మిక సంఘం ఎన్నికల్లో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీను మాట్లాడుతూ నీరా తాటి ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేసి గీత కార్మికులకు యువతి యువకులకు ఉపాధి కల్పించాలని కోరారు.డైరెక్టర్లుగా ఐతగాని శ్రీను,ఐత గాని నరేందర్,బొడ్డు సైదయ్య,బొడ్డు వెంకటయ్య,బొడ్డు నరహరి, బొడ్డు సైదులు తదితరులు ఎన్నికయ్యారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)



రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గర్దాస్ విక్రమ్ జన్మదిన వేడుకలను ఇంద్రపాలనగరం గ్రామంలో నిర్వహించగా పుట్టినరోజు వేడుకలకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అనంతరం గ్రామంలోని నిరుపేదలకు బట్టల పంపిణీ చేయడం జరిగింది స్కూల్ విద్యార్థులకు బెల్టులు షూ తదితర సామాగ్రిని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్ ,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, జిల్లా నాయకులు కన్నబోయిన బలరాం ,ఎస్కే చాంద్, మందడి సాగర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కోళ్ల స్వామి, నాయకులు బత్తుల వెంకన్న, కోళ్ల కిషన్ ఎల్ల నరేందర్ రెడ్డి, రవ్వ నరసింహ, రాస వెంకటేశ్వర్లు , ఆవుల నరేందర్, జెట్టి శివప్రసాద్, ఆవుల శ్రీధర్, బండ శ్రీనివాస్ రెడ్డి, రాస వెంకటేశ్వర్లు, ముక్కామల నరేందర్, గంగుల రాఘవరెడ్డి, గర్దాస్ కరుణాకర్, సింగన బోయిన, దశరథ సత్యనారాయణ, మోసబ్ అంజాద్ ,శ్రీకాంత్ శ్రీను, సాయి, సైదులు, సురేష్ ,మహేష్,, శేఖర్ బాబు నరేష్ సాయి, నాగరాజు, స్వామి ,తదితరులు పాల్గొనడం జరిగింది.

### తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టులది

సంస్థాన్ నారాయణపురం,



సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి) : నిజాం సర్కార్, కాసిం రాజ్వి, భూస్వాములకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు చేసిన పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ జహంగీర్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం గుడిమల్కాపురం గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా అందులో పాల్గొన్న మన్నే బక్కారెడ్డి స్థూపానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎండి జహంగీర్ మాట్లాడుతూ నాడు జరిగిన పోరాటం హిందూ ముస్లింల మధ్య పోరాటం కాదన్నారు. భూస్వాములకు కూలీలకు మధ్య జరిగిన భూమికోసం భుక్తి కోసం జరిగిన పోరాటం అన్నారు. భూస్వాములు నిజాం సర్కార్ చేస్తున్న దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పేదలు కూలీలు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ఏకమై పోరాడారన్నారు. ఐదు సంవత్సరాలు జరిగిన ఈ భూ పోరాటంలో నిజాం సర్కార్ను పారద్రోలే వరకు జరిగిందన్నారు.

# అమ్మవారి నవరాత్రి ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ



**చిట్యాల సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ఈనెల 22 నుండి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఈ మేరకు ఉత్సవాల కరపత్రాలను నకిరేకల్ లో బుధవారం ఎమ్మెల్యే వేముల వీరేశం దేవస్థానం పాలకవర్గంతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**



నాగార్జునసాగర్ పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల్లో బుధవారం ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.నందికొండ మున్సిపాలిటీలోకమిషనర్ వేణు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు,విజయ పూరి సర్కిల్ పోలీస్ కార్యాలయంలో సీఐ శ్రీను నాయక్,ఏస్ఐ ముత్తయ్య,కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు,ప్రాజెక్టు సర్కిల్ ఆఫీస్ లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,సీతారాం,ఎస్పీఎఫ్ డ్యామ్ ఆర్ఐ,శ్రీనివాస రావు,ఎస్ఐ రఘు బాబు,ఇంజనీర్లు సిబ్బంది,పాల్గొన్నారు,జెన్కో కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్ మంగేష్ కుమార్,బుద్ధవనంలో ఓఎస్ డి, సుధాన్ రెడ్డి,బీసీ గురుకులంలో,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాధవి లత,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్, పైలాన్ ప్రభుత్వ మోడల్ హైస్కూల్లో ప్రధాన ఉపాధ్యాయులు శేషు,ప్రభుత్వ కమల నెహ్రూ హాస్పిటల్ లో సీఎంఓ భాను ప్రసాద్, అటవీశాఖ కార్యాలయంలో కూడా వేడుకలు ఘనంగా నిర్వహించారు,

## పోచంపల్లిలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమాన్ని భూదాన్ పోచంపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి అలాగే ప్రభుత్వ కార్యాలయాలలో మరియు గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండా ఆవిష్కరించారు. అలాగే జాతీయ గీతం ఆలపించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత కిలకమైందని ఎంతోమంది త్యాగల ఫలితంగా నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరావు ఆర్ఐ వెంకట్ రెడ్డి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



# భూమిని అక్రమంగా మరొకరికి పేరిట రికార్డుల్లో నమోదు చేసిందంటూ బాధితుల ఫిర్యాదు

## అవంతిపురం పంచాయతీ సెక్రెటరీ గాయత్రి పై విచారణ

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 17,( ప్రజాజ్యోతి ): తమకు చెందిన భూమిని మరొకరి పేరిట అక్రమంగా పంచాయతీ రికార్డులు నమోదు చేసిందంటూ అవంతిపురం గ్రామ కార్యదర్శి





గాయత్రి పై వచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం మిర్యాలగూడ మండల పంచాయతీ అధికారి మాతంగి రమేష్ విచారణ చేపట్టారు. గ్రామంలో వివాదానికి కారణమైన స్థలాన్ని పరిశీలించారు. ఫిర్యాదుదారు యానక నాగమణి మాట్లాడుతూ గ్రామంలోని బ్లాక్ నెంబర్ 1 లో తన తాత అయిన పట్టేటి సోములు కు చెందిన 144.4 చదరపు గజాల ఖాళీ స్థలంతో కూడిన ఇంటి స్థలం తనకు దాన పరిష్కార దస్తావేజు ద్వారా వచ్చిందని, కాగా తన మేనత్త అయిన ఉట్కూరి అరుణ ఆ స్థలం తనదిగా తమతో ఘర్షణకు దిగి తన తండ్రిని కొట్టి గాయపరచడంతో ఆయన చికిత్స పొందుతూ మరణించాడని ఈ కేసు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఉందని, ఈ భూమికి చెందిన పంచాయతీ కూడా కోర్టు లో ఉండగా తమకు ఇంజక్షన్ ఆర్డర్ వచ్చిందని ఈ విషయం పంచాయతీ కార్యదర్శి అయిన గాయత్రి కి తెలియజేసినప్పటికీ, తమకు తెలియకుండా ఉట్కూరి అరుణ తో కుమ్మక్కైన కార్యదర్శి భూమిని ఆమె పేరు మీద పంచాయతీ రికార్డులో నమోదు చేసిందని ఆరోపించారు. తమ వద్ద అన్ని పత్రాలు ఉన్నప్పటికీ తమను పట్టించుకోవడం లేదని సమస్యను ఇటీవల సబ్ కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీ ఓ రమేష్ విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరుపక్షాల వద్ద భూమికి సంబంధించిన ఆధారాలను, వారి యొక్క స్టేట్మెంట్లు రికార్డు చేసామని, భూమి ఏవరిదో రెవెన్యూ వాళ్లు తేల్చాల్సి ఉందని అన్నారు. ఏకపక్షంగా పంచాయతీ రికార్డులు భూమిని నమోదు చేయడంపై గాయత్రి వివరణ కోరామన్నారు. సేకరించిన ఆధారాలను, నివేదికలను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు.

# అమరుల త్యాగాల ఫలితమే స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేరింది

(మొదటి పేజీ తరువాయి)

వ్యవస్థ నుండి ప్రజాస్వామ్య వ్యవస్థ ఆవిర్భావం కోసం.. అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు మరియు తెలంగాణ అమరవీరులకు జోహార్లు ఘటిస్తూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు, తెలంగాణ ప్రాంతం భారత్ యూనియన్లో విలీనమై నేటికి 77 సంవత్సరాలు పూర్తి చేసుకొని 78వ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా ఈ రోజు ఇక్కడ హాజరైన ప్రజా ప్రతినిధులు, జిల్లా న్యాయమూర్తులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, ఉద్యమకారులకు, కళాకారులకు, కార్మిక, కర్షక, విద్యార్థినీ, విద్యార్థులకు, జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు."ఈ దేశం మన అందరిది అనే భావన ప్రతీ ఒక్కరిలో ఉండాలని" కలలు కన్న మహాత్మాగాంధీ ఆశయం, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్, జవహర్ లాల్ నెహ్రూల నాయకత్వం, ప్రజల సుదీర్ఘ పోరాటంతో స్వతంత్ర భారతదేశం ఏర్పాటయిందని దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య సంబరాల్లో మునిగిపోతే బ్రిటన్ పార్లమెంటు ఆమోదించిన ఇండిపెండెన్స్ యాక్టు కారణంగా హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యానికై ఇంకా పోరాడాల్సి వచ్చిందని ఇండియా ఇండిపెండెన్స్ యాక్టు ప్రకారం హైదరాబాద్ సంస్థానం స్వతంత్రంగా ఉంటుందని నిజాం రాజు ప్రకటించారని నిజాం నిరంకుశ పాలనలో భూస్వామ్య, జాగీర్దారీ విధానం, వెట్టిచాకిరి, బలవంతపు పన్నుల వసూళ్లు, రజాకార్ల దాష్టికం, ఆగడాలతో తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని దీంతో నిప్పు రవ్వ అడవిని అంటుకున్నట్టు చిన్న చిన్నగా మొదలైన నిజాం వ్యతిరేక పోరాటం తెలంగాణ మొత్తం వ్యాపించిందని రైతులు, మహిళలు, సకల జనులంతా ఏకమై ఆయుధాలు ధరించి, హైదరాబాదు సంస్థానాన్ని భారత యూనియన్లో విలీనం చేయాలని సాయుధ పోరాటం ఉధృతం చేశారని అన్నారు.హైదరాబాద్ రాష్ట్రంలో ప్రజలపై రజాకార్లు, జమీందార్ల దాడులు పెరుగుతున్నాయని గ్రహించిన అప్పటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మరియు హెూంమంత్రి శ్రీ సర్దార్ వల్లభాయ్



పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేయాలని నిజాంకు రాయబారం పంపారని తమ సంస్థానాన్ని భారత్ లో విలీనం చేసేందుకు నిజాం అంగీకరించకపోవడంతో 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం రంగంలోకి దిగిందని దీనినే ఆపరేషన్ "పోలో" అని పిలిచారని తెలిపారు



# తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం వేడుకలు



నాంపల్లి, సెప్టెంబర్ ,17(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో, మండలంలోని సుంకిశాల స్థానిక తాజా మాజీ సర్పంచ్ బాసిపాక రామన్న ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్, భరతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకం ఎగరవేసి, గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1946 నుంచి 1948 మధ్య విరోచిత పోరాటం సందర్భంగా రెండేళ్లలో దోపిడి అణచివేతకు 47 ఏళ్ల తిరుగుబాటు సాయుధ పోరాటంతో 1948 సెప్టెంబర్ 17న నిజాం పాలన నుండి హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో కలవడం, తెలంగాణ సాయుధ పోరాటానికి ముగింపు జరిగిందన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ నిజం సంస్థానంలోని ప్రజలకు మాత్రం స్వతంత్రం లేకపోవడం ఇక్కడి ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. దేశమంతటా స్వాతంత్రోత్సవాలతో ప్రజలు ఆనందంతో ఉండగా, నిజాం సంస్థాన ప్రజలు మాత్రం నిరంకుశ బానిసత్వంతో కూరుకుపోయారు. హైదరాబాద్ రాజ్యాన్ని పాలిస్తున్న ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ రాజ్యాన్ని సొంతం చేసుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తూ రజాకార్లను ఉసుగోల్పారు. నిజం కొండగా కాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు గ్రామాలపై దోపిడీలు చేయడం, ఇండ్లు తగలబెట్టడం నో నో అరాచకాలు సృష్టించారు. ఎంతోమంది నిరంతర పోరాటంతో చివరగా 1948 సెప్టెంబర్ 17న నిజాం పాలన నుండి రాష్ట్రం విముక్తి చెందింది. అనంతరం1952 మార్చి 6న హైదరాబాద్ రాజ్యంలో బూర్గుల రామకృష్ణారావు నేతృత్వంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోహన్ రెడ్డి సేవలు అభినందనీయం



వలిగొండ సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి ప్రతినిధి)

మండలంలోని ఏదుళ్లగూడెంకు చెందిన నీటిపారుదల శాఖ విశ్రాంత అధికారి గూడూరు మోహన్ రెడ్డి ప్రాంత రైతులకు చేసిన సేవలు అభినందనీయం అని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సంగెం సమీపంలోని భీమలింగం వద్ద శ్రీ వెంకటేశ్వర ఎత్తిపోతల పథకం కార్యాలయం వద్ద మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన ఆయన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ 18 సంవత్సరాల క్రితం ఈ ప్రాంత రైతులకు సాగునీటి కష్టాలు తీర్చడానికి కంకణ బద్దులై అప్పటి ప్రభుత్వంతో మాజీ మంత్రి ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి సహాయ సహకారాలతో నీటిపారుదల శాఖ అధికారిగా పనిచేస్తున్న ఆయన శ్రీ వెంకటేశ్వర ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయించి సుమారుగా 500 ఎకరాలకు సాగు నీరు అందించిన ఘనత ఆయనకు దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కసుభా శ్రీనివాస్ రావు, వాకిటి అనంతరెడ్డి, భీమా నాయక్, పాశం సత్తిరెడ్డి, బడుగు సత్యనారాయణ, కందాల రామకృష్ణారెడ్డి, గూడూరు శివశా%శీ%త్ రెడ్డి, బాతరాజు బాల్ నర్సింహా, బద్దం సంజీవ రెడ్డి, కొలను శ్రీనివాస్ రెడ్డి, గూడూరు వెంకట్ రెడ్డి, ప్రతాప రెడ్డి, చెరుకు శివయ్య, నీటిపారుదల శాఖ అధికారులు, మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వీర తెలంగాణ సాయుధ పోరాట ముగింపు సభకు తరలి వెళ్లిన సిపిఐ(ఎం) నాయకులు



నార్కట్ పల్లి, సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి ): వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ముగింపు సభ నల్లగొండ సుభాష్ విగ్రహం వద్ద జరుగుతున్న సందర్భంగా నార్కెట్ పల్లి నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, చెరుకు పెద్దులు మాట్లాడుతూ.. మాజీ రాజ్యసభ సభ్యురాలు బృందాకరత్ రావడం వలన ప్రజలు పెద్ద సంఖ్యలో కదిలి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద స్వాగతం పలికారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్, గాలి నరసింహా, దండు రవి ఆమనగంటి ఐలయ్య సోమనబోయిన సైదులు, కట్ట రామచంద్రం, బొల్లెద్దు సైదులు,నన్నేసాబ్, మహమ్మద్, నాగరాజు,శ్రీను,చారి, మాదగోని సైదులు,అంతటి సత్యనారాయణ, కృష్ణ, లింగారెడ్డి, శంకర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ గూడెం వాసికి డాక్టరేట్ ప్రధానం

పెన్ పహాడ్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):



పెన్ పహాడ్ మండల పరిధిలోని నారాయణ గూడెం గ్రామానికి చెందిన బంటు మల్లేష్ కు సంస్కృతం విభాగంలో డాక్టరేట్ ను ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రకటించినట్లు యూనివర్సిటీ వారు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా బంటు మల్లేష్ మాట్లాడుతూ మారుమూల గ్రామంలో ఎంతో కష్టపడి చదువుకొని అత్యున్నత స్థాయి పొంది యూనివర్సిటీలో డాక్టరేట్ను అందుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు, మానాన్నగారు గీతా కార్మికుడిగా జీవనం సాగిస్తూ ఎంతో కష్టపడి నన్ను చదివించారని అన్నారు. నేను డాక్టరేట్ సాధించటం ఎంతో ఆనందగా ఉంద న్నారు. డాక్టరేట్ సాధించిన మల్లేష్ తండ్రి బంటు లింగయ్యను గ్రామస్తులు అభినందించినారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం...

హాలియా,సెప్టెంబర్17(ప్రజా జ్యోతి) :



ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బుధవారం హాలియా పట్టణంలో పోలీస్ స్టేషన్ తహసిల్దార్ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పురపాలక సంఘం కార్యాలయంలో జాతీయ ప్రతాకాన్ని ఆవిష్కరించారు. పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి ఆవిష్కరించారు. దీంతోపాటు తహసిల్దార్ కార్యాలయంలో తహాసిల్దార్ రఘు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుజాత హాలియా పోలీస్ స్టేషన్లో ఎస్సై సాయి ప్రశాంత్ మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి వెంకట్ రెడ్డి ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దీంతోపాటు మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛత హి సేవ థమ్ తో ప్రతిజ్ఞ నిర్వహించారు.

## ఘనంగా మోదీ పుట్టినరోజు వేడుక

పాలక వీడు, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):



బుధవారం రోజు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యొక్క పుట్టినరోజు సందర్భంగా పాలకివీడు మండలంలోని బిజెపి పార్టీ ఆఫీస్ నందు మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ నరి నాయక్ అధ్యక్షతన ఘనంగా పుట్టినరోజు వేడుక నిర్వహించటం జరిగింది. నరేంద్ర మోదీ దేశంలోనే విశ్వ గురువుగా పేరు ప్రఖ్యాతిగాంచిన ఒక మంచి నాయకుడిగా అగ్ర రాజ్యాలే మోదీ కి రెడ్ కార్పెంటర్ ఏసి పిలిపించుకొని, మన భారతదేశ ప్రాముఖ్యతను మొట్టమొదటి స్థానంలో నిలపాలని అనేక సంక్షేమ పథకాలు,పేదల కోసం, బడుగు, బలహీన వర్గాల కోసం ఆయన చేస్తున్న కృషి వల్ల భారతదేశం ప్రపంచ దేశాలలో మూడో స్థానంలో అడుగుపెట్టబోతుంది ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు బాల వెంకటేశ్వర్లు, మండల జిల్లా విజయవంతం చేయడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



వలిగొండ సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి ప్రతినిధి)

పేదలకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో నిర్మాణదశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి ఆయన మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణపనులు తొందరగా పూర్తి చేయాలని ఆలస్యం చేయవద్దని లబ్దిదారులకు తెలిపారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేయవద్దని, అలాంటి వెంచర్లపై చర్యలు తీసుకుంటామని, అలాంటి వాటిలో ఎవరు ప్లాటులు కొనకూడదని తెలిపారు. అనంతరం మల్లెపెల్లి సమీపంలో నిర్మాణంలో ఉన్న డ్రైనేజి పనులు తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ ఏ ఈ కిరణ్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 ప్రజా పాలనా దినోత్సవం అర్థరహితం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):తెలంగాణ విలీన సాయుధ రైతాంగ పోరాట 77వ వారోత్సవాల ముగింపు సందర్భంగా ఈరోజు బాలెంల, కిన్నార్ పాలెం అమరవీరులకు నివాళి అర్పించారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మోయుద్దీన్, దొడ్డి కొమరయ్య, చిట్యాల ఐలమ్మ, ధర్మ బిక్షం, బి.యన్.రెడ్డి ల పిలుపుతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి అనేకమంది సంబంధ వర్గాల ఏది దొరికితే అది ఆయుధంగా మట్టి మనుషులు అంతా ఏకమై జరిపిన పోరాట ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న కమ్యూనిస్టుల ద్వారా నిజమైన తెలంగాణ కు విముక్తి దొరికిందని అన్నారు. అంతేకాక సూర్యాపేట చుట్టుపక్కల గ్రామం బాలెంలలో 1948 అక్టోబర్ 18 నాడు తెల్లవారుజామున



రజాకారులు గ్రామ పై దాడికి చేస్తే గ్రామ ప్రజలు, కమ్యూనిస్టు నాయకులు గొడ్డన్లు, రోకలు, కర్రతో ఎదురు తిరిగి వారిని తరిమికొట్టిన ఘనత బాలెంల గ్రామం ఉన్నదని కొనియాడారు. ఈ దాడిలో ఎదురు కాల్పుల్లో గార్లపాటి అనంతరెడ్డి, పటేల్ మట్టా రెడ్డి మరణించగా మరికొద్ది మంది గాయపడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, ఎండి పాషా, దేశ గాని హేమలత, బూర సైదులు, పెంద్ర కృష్ణ, చెవుల జలంధర్ సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు.....

**మోతె సెప్టెంబర్ 17 ( ప్రజాజ్యోతి ):**



బుధవారం మోతె మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు భూక్యా శంకర్ నాయక్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి, దేశ ప్రధాని మోడీ కి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ.... గత 11 సంవత్సరాల నుంచి అద్భుతమైన పరిపాలన అందిస్తూ పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ భారతదేశము యొక్క జీడీపీని పెంచడమే కాకుండా ప్రతిష్టమైన ఆర్థిక వ్యవస్థని ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా దేశం ఎదగడానికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మోతె మండల ప్రధాన కార్యదర్శి పెరుగు మధు యాదవ్, విభలాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు మైనంపాటి శ్రీనివాసరెడ్డి, నాగం వెంకటేశ్వర్లు, నవీలే లింగయ్య, కుడిసే వెంకన్న, కృష్ణమూర్తి,మల్సూర్ నాయక్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

### అనుమానస్పద వ్యక్తులు సంచరిస్తే 100 ఫోన్ చేయండి

**పాలకవీడు, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):**



పాలకవీడు మండల ప్రజలకు పాలకవీడు పోలీసు వారి ముఖ్య సూచనలు తస్మాత్ జాగ్రత , దొంగలు ఉంటారు. తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు జరుగుతున్నందున, ఎవ్వరైనా కొత్త వ్యక్తులు (18 నుండి 45 సంవత్సరాల మధ్య వయసు వారు) లేదా అనుమానాస్పదంగా తిరుగుతున్న వారు కనిపిస్తే వెంటనే దయల్ -100 కి కాల్ చేసి వారి వివరాలు, వాహన నంబర్ పోలీసులకు తెలియజేయగలరు.

## ఆన్లైన్లో సబ్సిడీలు నమ్మి మోసపోవద్దు

**చివ్వెంల సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):**

పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నర్సింహ ఆదేశాల మేరకు చివ్వేంల పోలీస్ స్టేషన్ పరిధి ఉంద్రుగొండ గ్రామం నందు పోలీసుల ఆధ్వర్యంలో సామాజిక అంశాలు అసాంఘిక చర్యలు ప్రజల భద్రత మొదలు అంశాలపై ప్రజలకు అవగాహన చైతన్య కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా ఎస్సై లు మహేష్,రత్నం హాజరై మాట్లాడుతూ అంతర్జాలం నందు సబ్సిడీలు ఉన్నాయని తక్కువ ధరకు వస్తువులు ఉన్నాయి బహుమతులు వచ్చాయి అని ఎవరైనా అపరిచితులు ఫోన్ చేసినా మెసేజ్లు పెట్టిన వాటికి స్పందించవద్దు వాటి వెనక ఆర్థికపరమైన మోసం సైబర్ నేరగాళ్లు ఉంటారని గుర్తించాలి అని తెలిపారు.ప్రజలు చట్టాలను ఉల్లంఘి%శీ%చకుండా చట్టానికి లోబడి నడుచుకోవాలని ఒకరిపై ఒక ద్వేషాలతో భౌతిక దాడులకు పాల్పడవద్దని కోరారు.ఎలాంటి సమస్యలు ఉన్న సమరస్యంగా పరిష్కరించుకోవాలని అధికారులను పెద్ద మనుషులను ఆశ్రయించాలని సూచించారు.యువత ఆదర్శంగా ఉండాలని అలాంటి గొడవలు పెట్టుకోవద్దని బెట్టింగ్ యాప్ ల ద్వారా ఆర్థికంగా నష్టపోకూడదని సూచించారు.ఎలాంటి నేరాలు చిక్కుకున్న భవిష్యత్తులో ఉద్యోగాలు పొందే విషయం ఉన్నత చదువులు విదేశాలకు వెళ్లే విషయంలో యువతకు అడ్డంకులు ఎదురవుతాయని చట్టం పరిధిలో నడుచుకోవడం మంచిదని ఈ సందర్భంగా సూచించారు.




## దసరా ఉత్సవాలను ధ్వజారోహణ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 17,( ప్రజాజ్యోతి ):**

హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ ఎస్ పి క్యాంప్ గ్రౌండ్ లో బుధవారం దసరా ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ధ్వజారోహణ చేసి ఉత్సవాలను ప్రారంభించారు. హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులమత పార్టీలకతీతంగా తెలంగాణ అతిపెద్ద పండుగ దసరాను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని బి ఎల్ ఆర్ కోరారు. హిందూ ఉత్సవ సమితి వారు మాట్లాడుతూ గత 27



సంవత్సరాలుగా మిర్యాలగూడ పట్టణంలో దసరా ఉత్సవాలు అందరి సహకారంతో గొప్పగా నిర్వహిస్తున్నామని అన్నారు. దుర్గా శరన్నవరాత్రులు, శమీ పూజ,రావణ దహనం తో పాటు దసరా పండుగ యొక్క విశిష్టతను ప్రజలకు తెలియపరిచే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా ఆనందోత్సవాలతో తొమ్మిది రోజుల పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, ధనావత్ చిట్టిబాబు నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, గోదాల జానకి రామ్ రెడ్డి, బిజెపి నాయకులు రేపాల పురుషోత్తం రెడ్డి, చిలుకూరి శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను నివరించడాని పకడ్బందీగా చర్యలు చేపట్టాలి:జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడం, విలువైన ప్రాణాలను కాపాడటానికి పకడ్బందీగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ హనుమంత రావు అన్నారు .బుధవారం కలెక్టరేట్లో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రతి శాఖ సమిష్టిగా పని చేయాలని సూచించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే మీద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నచోట్ల ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. మానవ తప్పిదాలు, వాహనాలు, అత్యధిక వేగం వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్,



సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి ఇరువైపులా పెద్దగా ఉన్న చెట్లను తొలగించాలన్నారు. పెద్ద చెట్ల వలన లైటింగ్ కనిపించకుండా ఉంటుందన్నారు.ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ పరిమితిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. జిల్లా లో ధర్మోజి గూడెం క్రాస్ రోడ్డు, కొయ్యలగూడెం బస్సు స్టాప్, వలిగొండ ఎక్స్ రోడ్, అనంతారం బ్రిడ్జి, మోత్కూర్ పాటిమట్లల ఎక్స్ రోడ్ వంటి ప్రదేశాలలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతుంటాయని, అక్కడ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి,ఆర్టిఓ సాయి క్రిష్ణ,యస్. ఈ రవీందర్, జిల్లా రోడ్లు భవనాల అధికారి సరిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాల ఏర్పాటు

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలను సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఏర్పాటు చేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోటోలు పెట్టకపోవడం సరికాదన్నారు.ప్రభుత్వ ఆస్తిపై ప్రతి ఒక్కరికి హక్కు ఉంటుందని,ప్రజల డబ్బులతో నిర్మించిన క్యాంపు కార్యాలయాన్ని బీఆర్ఎస్ పార్టీ ఆఫీసుగా మార్చారని ఆరోపించారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా ముఖ్యమంత్రి సందేశం లేకుండా చెక్ లు మాత్రమే పంపిణీ చేస్తున్నారని అన్నారు.తాము ఏర్పాటు చేసిన చిత్రపటాలను తొలగించినట్లయితే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు.మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విశ్వకర్మ మహా యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బి ఎల్ అర్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి): విశ్వకర్మ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని శివాలయంలో స్వర్ణకార యూనియన్, మరియు కార్పెంటర్స్ యూనియన్స్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేసిన మహా యజ్ఞ మహోత్సవంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. పూజారులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వకర్మ ఆశీస్సులతో స్వర్ణకారులు కార్పెంటర్స్ తోపాటు ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, గుదల జానకిరామ్ రెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, రవి నాయక్, కార్పెంటర్లు,స్వర్ణకారులు పాల్గొన్నారు.



## స్వచ్ఛత హి సేవ 2025 పోస్టర్ ఆవిష్కరణ




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి)**

:కేంద్ర ప్రభుత్వం నిర్వహించు చున్న స్వచ్ఛతాహిసేవ కార్యక్రమంలో భాగంగా 17సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ వరకు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాన్ని నిర్వహించుట జరుగుతున్నది అని మున్సిపల్ కమీషనర్ సిహెచ్.హన్మంత రెడ్డి అన్నారు దానిలో భాగంగా రూపొందించిన పోస్టర్ ఆవిష్కరించి,మున్సిపల్ సిబ్బంది,అధికారులతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు,అనంతరం పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అనే నినాదంతో మున్సిపల్ కార్యాలయం నుండి స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. సూర్యాపేట పట్టణంలో ప్రజలందరూ పరిశుభ్రతను పాటించాలని చెత్తని మున్సిపాలిటీ వాహనానికి అందించాలని గార్బేజ్ వనరబుల్ పాయింట్స్ లేకుండా చేయాలని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రోడ్డు వరకు జరగబోయే స్వచ్ఛత సేవా కార్యక్రమంలో విద్యార్థులు ఎన్జీవో సంఘాలు ప్రజలందరూ భాగస్వాములు అవ్వాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇఇ కిరణ్,డి.ఇ.సత్యారావు,ఆర్వో కళ్యాణి,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,టీపీఓ సోమయ్య,యండిగౌసుద్దీన్ ,ఎస్.ఎస్.అర్.ప్రసాద్,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యం గురించి ప్రత్యేక వైద్యుల చే ఉచిత వైద్య పరీక్షలు

**పాలకవీడు, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):**




ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం (సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు )అనే కార్యక్రమంలో భాగంగా మహిళల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారికి అవసరమైన ప్రత్యేక వైద్య నిపుణుల చేత వైద్య పరీక్షలు చేపించుట మహిళా ఆరోగ్యాన్ని కాపాడటం కొరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు ..ఈ కార్యక్రమంలో భాగంగా నేరెడుచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 18/9/2025 నాడు డాక్టర్ సాయి గణేష్ రంజిత్ చిన్న పిల్లల ప్రత్యేక నిపుణులు,23/ 9/2025 నాడు డాక్టర్ సౌమ్య స్త్రీ వైద్య నిపుణులు 26/9 /2025న డాక్టర్ అయేషా ఫాతిమా చెవి, ముక్కు, గొంతు వైద్యనిపుణులు, 1/10/2025 నాడు డా. తేజ స్వరూప చర్మ వైద్య నిపుణులు వస్తున్నారు కావున ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డా. పున్నా నాగిని తెలిపారు.

### ప్రయాణ సమయంలో మన జాగ్రత్తలే మనకు రక్ష

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఖమ్మం ఎక్స్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీలు చేస్తున్న పోలీసు సిబ్బంది తనిఖీలను ఎస్పీ నరసింహ పరిశీలించార



ు.ప్రజలతో మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి భద్రత పరమైన అంశాల గురించి వివరిస్తూ తనిఖీలు నిర్వహించాలని ఎక్కడ కూడా విపరీతమైన ధోరణికి వెళ్లకుండా ఉండాలని సిబ్బందికి సూచించారు.రోడ్లపైకి వచ్చి వ్యాపారాలు నిర్వహించే వారిని వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా వ్యాపారాలు సర్దుబాటు చేయాలని పోలీసు సిబ్బందికి సూచించారు.వ్యాపారులు ఎవరు కూడా రోడ్డుని ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని అన్నారు.తనిఖీల వద్ద వాహనదారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు,వాహనదారులు రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని సురక్షితంగా గమ్యం చేరుకోవడానికి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని అన్ని అనుమతి పత్రాలు,లైసెన్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని కోరారు.విలువైన సూచించారు.ముందు జాగ్రత్తలు మనకు రక్షణ అని తెలిపారు.

## ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరి కి అందలి:రాష్ట్ర శాసనపరిషత్తు చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**భువనగిరి సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి ప్రతినిధి)**




తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ ఫలాలు అర్హులైన వారందరికి అందేలా చూడాలని, జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవము జరుపుకుంటున్నశుభ సందర్భంగా రాచరిక




వ్యవస్థ నుండి ప్రజా పాలనా వ్యవస్థ ఆవిర్భావానికి నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాట యోధులకు మరియు స్వాతంత్ర్య సమరయోధులు అందరికీ నా జోహార్లు తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రజాపాల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు, హైదరాబాద్ సంస్థానం భారత్ యూనియన్లో చేరి నేటికి 77 సంవత్సరాలు పూర్తి చేసుకొని 78వ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, ఉద్యమకారులకు, కార్మిక, కర్షక, విద్యార్థినీ, విద్యార్థులకు, జిల్లా ప్రజలందరికీ శు భాకాంక్షలు. నేడు ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం మన సొంతం కావడానికి ఎంతో మంది ఈ గడ్డ మీద అసమాన త్యాగాలు చేశారు. ఆనాటి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణా అభివృద్ధికి నాంది పలికింది. దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య సంబరాల్లో కేరింతలు వేస్తుంటే హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యానికై పోరాడుతూనే ఉన్నారు. బ్రిటన్‌పార్లమెంటుఆమోదించిన ఇండియా ఇండిపెండెన్స్ యాక్టు, సంస్థానాల విలీన విషయంలో స్వతంత్రంగా ఉండటం లేదా భారత దేశంలో లేదా పాకిస్తాన్ లో విలీనం కావడానికి అవకాశం ఇచ్చింది.



## ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి



మిర్యాలగూడ, సెప్టెంబర్ 17,( ప్రజాజ్యోతి ): రాబోయే ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)లో ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకువచ్చిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ -2025) ప్రకారం క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. అందుకు సంబంధించిన విధివిధానాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ శ్రీనివాస్ శర్మ, తహసిల్దార్లు సురేష్ కుమార్, జవహర్ లాల్, పుష్పలత, ఎలక్షన్స్ సూపర్వైజర్లు, బి ఎల్ వో లు పాల్గొన్నారు.

### మోతె ఘనంగా ప్రజా విమోచన దినోత్సవం వేడుకలు.....

**మోతె సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను మోతె మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ,తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో వెంకన్న, ఎంపీడీఓ ఆంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే జాతీయ గీతం ఆలపించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత కిలకమైందని ఎంతోమంది త్యాగల ఫలితంగా నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పుష్ప లత ఆర్ఐ కర్ణాకర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**వలిగొండ సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండలకేంద్రంతోపాటు మండలంలోని బుధవారం వివిధ ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాలలో, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భముగా జాతీయ జండాను ఆవిష్కరించారు, తెలంగాణా సాయుధ పోరాటంలో అమరులైన వారి త్యాగాలను గుర్తు చేసుకొని వారికి నివాళులు అర్పించారు. అనంతరం బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ బిమోచన దినోత్సవం, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భముగా కేకు కత్తిరించి, జాతీయ పతాకం ఎగురవేసి ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగన్నాధం, ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, తహశీల్దార్ దశరథ, వ్యవసాయ అధికారి అంజనీదేవి, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

